# సాయి సూర్య

తెలుగు దిన పత్రిక

www.saisuryaa.com

ప్రచురణ: హైదరాబాద్, సంపుటి : 01 సంచిక : 40 ఎడిటర్ : పొలగోని రాజేష్ శనివారం 03 మే-2025 పేజీలు : 8 వెల : 4-00







## స్వర్ణాంధ్ర నిర్మాణానికి

# అమరావతి ఎంతో కీలకం

చిరకాల స్వప్నం అమరావతి సాకారం కాబోతోంది

అమరావతి అంటే ఒకనగరం కాదు...ఒక శక్తి

60వేలకోట్ల పనులకు శంకుస్థపానలు

ఇవన్నీ ఎపి ప్రగతికి..వికసిత్ భారత్‌కు పునాదులు

అన్ని రంగాల్లో అమరావతి అద్భుత నరగంగా ఆవిర్భవిస్తుంది

చంద్రబాబు విజనరీ నేత..ఉమ్మడి ఎపిలో ఐటికి పెద్దపీట

అమరావతికి అన్ని విధాలా అండగా ఉంటానని హామీ

అమరావతి పునర్నిర్మాణ సభలో మోడీ ప్రసంగం

అమరావతి,మే2( ఏపీ ప్రజల చిరకాల స్వప్నం అమరావతి సాకారం కాబోతుందని ప్రధాని మోడీ అన్నారు. అమరావతి ఒక పుణ్య భూమి అని.. నేను ఈ పుణ్యభూమిపై నిలబడి మీ అందరితో మాట్లాడటం ఆనందంగా ఉందన్నారు. అమరావతి అంటే సాంప్రదాయం, పురోగతి అని.. స్వర్ణాంధ్ర నిర్మాణానికి అమరావతి ఎంతో కీలకమని అభిప్రాయపడ్డారు. అమరావతి అంటే కేవలం ఒక నగరమే కాదని.. ఒక శక్తి అని అభివర్ణించారు. అమరావతి నిర్మాణానికి పూర్తిస్థాయిలో సహకరిస్తామన్న ప్రధాని.. రాష్ట్రంలో కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలవుతుందని వ్యాఖ్యానించారు. అమరావతి పునఃనిర్మాణ పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన అనంతరం ప్రధాని మోదీ ప్రసంగించారు. తన ప్రసంగాన్ని తెలుగులో మొదలు పెట్టిన ఆయన.. దుర్గాభవానీ కొలువైన ఈ పుణ్య భూమిలో మిమ్మల్ని కలవడం ఆనందంగా ఉందని అన్నారు.

మిగతాది 2లో...

# హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు

-8న ప్రారంభించనున్న సీఎం రేవంత్



హైదరాబాద్,మే2
హైదరాబాద్ నగరంలో భారీ స్పందన పొందిన హైడ్రా ఇప్పుడు ఇతర జిల్లాలకు కూడా విస్తరించేందుకు సన్నద్ధమవుతోంది. అక్రమ నిర్మాణాల కూల్చివేత, చెరువులు, పార్కులు, ప్రభుత్వ స్థలాల పరిరక్షణ ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్న ఈ ప్రత్యేక విభాగానికి ఇటీవల ప్రభుత్వం మరిన్ని అధికారాలు అప్పగించింది. ఈ నేపథ్యంలో, హైడ్రా కమిషనర్ రంగనాథ్ వెల్లడించినట్లుగా, త్వరలో ప్రత్యేక హైడ్రా పోలీస్ స్టేషన్లను ఏర్పాటు చేయనున్నారు. ఇందుకు అనుగుణంగా 8వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైడ్రా పోలీస్ స్టేషన్‌ను అధికారికంగా ప్రారంభించనున్నారు. ఇకపై చెరువులు, పార్కులు, ప్రభుత్వ భూములపై జరిగే అక్రమ ఆక్రమణలపై స్థానికులు లేదా అధికారులు ఫిర్యాదు చేస్తే, హైడ్రా పోలీస్ స్టేషన్లలోనే కేసులు నమోదు అవుతాయి. ఇప్పటివరకు సాధారణ పోలీస్ స్టేషన్లలో నమోదైన భూకబ్జా కేసులపై హైడ్రా దాడులు జరుపుతూ వస్తోంది. అయితే త్వరలోనే ఈ కేసులు సాధారణ స్టేషన్ల నుంచి హైడ్రా స్టేషన్లకు బదిలీ అయ్యే అవకాశం ఉంది.

# మూడేళ్లలో అమరావతి నిర్మాణం

-మోడీ చేతులమీదుగానే ప్రారంభం

-సిఎం చంద్రబాబు వెల్లడి 2



# నత్తనడకన ఉప్పల్ ఫ్లై ఓవర్

భూసేకరణలో ఆలస్యంతో పనుల్లో జాప్యం

అధికారులను మందలించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి




హైదరాబాద్,మే2 : ఉప్పల్ నుంచి ఘట్ కేసర్ వైపు నిర్మిస్తున్న ఫ్లైఓవర్ నిర్మాణానికి సంబంధించిన భూ సేకరణ పక్రియలో ఎదురవుతున్న సమస్యలపై కేంద్ర మంత్రి శ్రీ కిషన్ రెడ్డి అధికారులను ఆరా తీశారు. ప్రజల ప్రయాణ సౌలభ్యం కోసం ప్రాధాన్యతతో చేపట్టిన ఈ ప్రాజెక్టు పనులు వేగంగా పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉప్పల్-ఘట్ కేసర్ ఫ్లైఓవర్ నిర్మాణం కోసం భూమి సేకరణలో ఆలస్యం పట్ల కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి సీరియస్ అయ్యారు. లక్షలాది ప్రయాణికుల రాకపోకలకు ఉపయోగపడే ఉప్పల్ నుంచి ఘట్ కేసర్ వైపు నిర్మిస్తున్న పైవంతెన కోసం భూమి సేకరణ పక్రియలో జాప్యం అవుతున్న విషయాన్ని కేంద్ర మంత్రి శ్రీ కిషన్ రెడ్డి అధికారులను ప్రశ్నించారు.వి 2లో...



# రామానాయుడు స్టూడియోస్‌కు చుక్కెదురు

-ప్రభుత్వ నిర్ణయంపై జోక్యం చేసుకోలేమన్న ధర్మాసనం

న్యూఢిల్లీ,మే2(
:సుప్రీం కోర్టులో సురేష్ ప్రొడక్షన్స్‌కి చుక్కెదురైంది. రామానాయుడు స్టూడియో భూముల వ్యవహారంలో సురేష్ ప్రొడక్షన్స్‌కు ఊరట దక్కలేదు. ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్ విశాఖపట్నంలో రామానాయుడు స్టూడియోకు కేటాయించిన భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టులో శుక్రవారం విచారణ జరిగింది. మిగతాది 2లో...

# కాంగ్రెస్ రంగు తేలిపోయింది

ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన ప్రభుత్వం

బిజెపితో రా ష్ట్రానికి ఒరిగిందేమీ లేదు

హరీష్ సమక్షంలో పలువురు బిజెపి కార్యకర్తల చేరిక

సంగారెడ్డి,మే2 ):
పాలనా వైఫల్యం, కాంగ్రెస్ నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారిందని మాజీ మంత్రి, భారాస నేత హరీశ్‌రావు చెప్పారు. ప్రజలకు కాంగ్రెస్ మోసం తెలిసిపోయిందని, రాష్ట్రంలో మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. తెలంగాణ అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యం అవుతుందని చెప్పారు. ఇకపోతే భాజపా నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం తెలంగాణను పూర్తిగా విస్మరించిందని హరీశ్‌రావు విమర్శించారు. తెలంగాన అభివృద్ధిని ఆ పార్టీ పూర్తిగా విస్మరించిందన్నారు. ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా తెలంగాణకు ఒరిగిందేమీ లేదన్నారు. జహీరాబాద్ నియోజకవర్గానికి చెందిన పలువురు భాజపా నేతలు, కార్యకర్తలు ఆయన సమక్షంలో భారాసలో చేరారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ.. తెలంగాణకు భాజపా అన్యాయం చేసిందన్నారు. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపైనా విమర్శలు గుప్పించారు. మిగతాది 2లో...



# కులగణన సర్వేలో రేవంత్ విజయం సాధించారు 2

-దీనిని జీర్ణించుకోలేకే కిషన్ రెడ్డి విమర్శలు: జగ్గారెడ్డి



# స్వర్ణాంధ్ర నిర్మాణానికి అమరావతి ఎంతో కీలకం

తన ప్రసంగం మధ్యమధ్యలో తెలుగులో మాట్లాడుతూ ఆకట్టుకున్నారు. ఇవాళ దాదాపు రూ.60 వేల కోట్ల పనులకు శంఖుస్థాపనలు చేశా.. అయితే ఇవి కేవలం శంఖుస్థాపనలే కాదు.. ఏపీ ప్రగతికి, వికసిత్ భారత్‌కు బలమైన పునాదులని పేర్కొన్నారు. శుక్రవారం వెలగపూడిలో అమరావతి పునర్నిర్మాణ పనులను మోడీ ప్రారంభించారు. మొత్తం 18 ప్రాజెక్టులకు ఆయన శంకుస్థాపన చేశారు. మోడీ చేతుల మీదుగా అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభంఅయ్యాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మోడీ మాట్లాడుతూ.. ఏఐ, ఐటీ, ఎడ్యుకేషన్, హెల్త్ ఇలా అన్ని రంగాల్లో అమరావతి కీలకంగా మారబోతుందని అన్నారు. అమరావతి ప్రతి వ్యక్తి కలల నిర్మాణమని.. త్వరలోనే వారి స్వప్నం సాకారం కాబోతుందని చెప్పారు. ఉమ్మడి ఏపీలో చంద్రబాబు ఐటీ విజన్ అద్భుతమని.. ఆయన ఐటీ విజన్ ను నేను అప్పుడు గుజరాత్ సీఎంగా ఉండి పరిశీలించానని తెలిపారు. నాణ్యమైన ప్రాజెక్టులు వేగంగా పూర్తి చేయాలంటే చంద్రబాబు తర్వాతే ఎవరైనా అని ప్రశంసించారు. 2015లో అమరావతి నిర్మాణానికి నేనే శంఖుస్థాపన చేశా.. పదేండ్లు ఏపీ అభివృద్ధి కోసం సహకరించామని పేర్కొన్నారు. ఏపీని వికసిత్ భారత్‌కు గ్రోత్ ఇంజిన్‌గా తయారు చేయాలని కోరారు. ఏపీలో కనెక్టివిటీ-కి కొత్త అధ్యాయం మొదలైందన్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్‌కు ఇది శుభ సంకేతమని చెప్పారు. వికసిత్ భారత్‌కు ఏపీ గ్రోత్ ఇంజిన్‌గా ఎదగాలని ప్రధాని ఆకాంక్షించారు. టెక్నాలజీ నాతో మొదలైనట్లు- చంద్రబాబు ప్రశంసించారు. నేను గుజరాత్ సీఎం అయ్యాక హైదరాబాద్‌లో ఐటీని ఎలా అభివృద్ధి చేశారో తెలుసుకున్నా. అధికారుల్ని పంపించి హైదరాబాద్ ఐటీ- అభివృద్ధిని అధ్యయనం చేయించా. పెద్ద ప్రాజెక్టులు చేపట్టాలన్నా.. త్వరగా పూర్తి చేయాలన్నా చంద్రబాబుకే సాధ్యం. పెద్ద పెద్ద పనుల్ని చేపట్టి పూర్తి చేయడంలో చంద్రబాబును మించిన నేత దేశంలో లేరు. 2015లో ప్రజా రాజధానిగా అమరావతికి శంకుస్థాపన చేశా. గత పదేళ్లలో అమరావతికి కేంద్రం

మద్దతుగా నిలిచింది. అభివృద్ధికి అన్ని రకాలుగా సహకరించింది. ఇప్పుడూ అమరావతి అభివృద్ధికి కేంద్రం సహకారం కొనసాగుతుంది. అమరావతిలో అన్ని రకాల నిర్మాణాలకు కేంద్రం తోడ్పాటు- అందిస్తుందని అన్నారు.ఎన్టీఆర్.. వికసిత ఏపీ కోసం కలలుగన్నారు. మనందరం కలిసి ఆయన కలల్ని నిజం చేయాలి. వికసిత్ భారత్‌కు ఏపీ గ్రోత్ ఇంజిన్‌గా ఎదగాలి. పవన్ కల్యాణ్ గారూ ఇది మనం చేయాలి. మనమే చేయాలి. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశంగా భారత్ నిలిచింది. ఏపీలో రైలు, రోడ్డు ప్రాజెక్టులకు కేంద్రం రూ.వేల కోట్లు సాయం చేస్తోంది. ఇప్పుడు నేను పుణ్యభూమి అమరావతిపై నిలబడి ఉన్నప్పుడు నాకు కనబడుతున్నది ఒక్క నగరం మాత్రమే కాదు.. ఒక స్వప్నం సాకారాం కాబోతోందనే భావన కలుగుతోంది. దాదాపు రూ.60వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశా. ఇవి కేవలం కాంక్రీటు నిర్మాణాలు కాదు.. ఏపీ ప్రగతి, ఆశలు, వికసిత్ భారత్ ఆశయాలకు బలమైన పునాదులు. వీరభద్ర స్వామి, అమరలింగేశ్వరస్వామి, తిరుపతి వెంకటేశ్వరస్వామికి పాదాలకు నమస్కరిస్తూ ఏపీ ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు. చంద్రబాబు, పవన్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు చెబుతున్నానని అన్నారు. ఇంద్రలోకం రాజధాని అమరావతి. ఇప్పుడు ఏపీ రాజధాని పేరు కూడా అమరావతే. స్వర్ణాంధ్రప్రదేశ్ నిర్మాణానికి ఇది శుభ సంకేతం. ఏపీని ఆధునిక ప్రదేశ్, అధునాతన ప్రదేశ్‌గా మార్చే శక్తి అమరావతి. అమరావతి ఒక నగరం కాదు.. ఒక శక్తి. యువత కలలు సాకారమయ్యే రాజధానిగా ఈ నగరం ఎదుగుతుంది. ఐటీ-, ఏఐ సహా అన్ని రంగాలకూ అమరావతి గమ్య స్థానంగా మారుతుంది. హరితశక్తి, స్వచ్ఛ పరిశ్రమలు, విద్య, వైద్య కేంద్రంగా అమరావతి మారుతుంది. అమరావతిలో మౌలికవసతుల కల్పనకు కేంద్ర సహకరిస్తుందని చెప్పారు. ఏపీలో కనెక్టివిటీకి కొత్త అధ్యాయం మొదలవుతుంది. రైల్వే ప్రాజెక్టులతో ఒక జిల్లా నుంచి మరో జిల్లాకు, మరో రాష్ట్రానికి అనుసంధానం పెరుగుతుంది. ఈ అనుసంధానం తీర్థయాత్రలకు పర్యాటకాభివృద్ధికి ఉపయోగపడుతుంది. ఒకప్పుడు తెలుగు రాష్ట్రాలకు రైల్వే బడ్జెట్ రూ.900 కోట్ల లోపే ఉండేది. ఇప్పుడు కేవలం ఏపీకే రూ.9వేల కోట్ల రైల్వే నిధులు ఇచ్చాం. ఏపీకి గతం కంటే పది రెట్లు- అధికంగా నిధులు కేటాయించాం. గత పదేళ్లలో ఏపీలో 750 రైల్వే బ్రిడ్జ్‌లు, అండర్‌పాస్‌లు నిర్మించాం. వందేభారత్, అమృత్ భారత్ రైళ్లు కేటాయించాం. ఏపీలో 70కి పైగా రైల్వే స్టేషన్లను అమృత్ భారత్ ప్రాజెక్టు కింద అభివృద్ధి చేస్తున్నాం. మౌలిక వసతుల కల్పనతో ఆర్థిక వ్యవస్థ బలోపేతమవుతుంది. సిమెంట్, స్టీల్, రవాణా రంగాలు అభివృద్ధి చెందుతాయి. ఈ ప్రాజెక్టుల వల్ల వేల మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. రైతు వికాసానికి కేంద్రం ప్రత్యేకంగా కృషిచేస్తోంది. రైతులకు పథకాలు, పరిహారం కింద రూ.17వేల కోట్లు- సాయం చేశాం. పోలవరం త్వరగా పూర్తి చేసేందుకు కలిసి పనిచేస్తాం. ప్రతి ఎకరానికీ నీరు ఇచ్చేందుకు కృషిచేస్తాం. వికసిత్ భారత్ నిర్మాణం కావాలంటే మహిళలు, కార్మికులు అభివృద్ధి చెందాలి. ఈ నాలుగు వర్గాలు నాలుగు స్తంభాలు లాంటివారు. రక్షణ రంగాన్ని బలోపేతం చేస్తున్నాం. నాగాయలంకలో టెస్టింగ్ రేంజ్.. దుర్గామాత లాగా భారత రక్షణ రంగానికి శక్తినిస్తుంది. శ్రీహరికోట నుంచి ప్రయోగించే ప్రతి రాకెట్ కోట్లాది భారతీయులకు గర్వకారణం. భారత శక్తి అంటే కేవలం మన ఆయుధాలే కాదు.. మన ఐక్యత కూడా. విశాఖలో యునిటీ-మాల్ అభివృద్ధి చేస్తున్నాం అని అన్నారు. విశాఖలో జూన్ 21న జరగనున్న యోగా డేలో పాల్గొంటాను. నన్ను ఆహ్వానించినందుకు ప్రభుత్వానికి థ్యాంక్స్. మన యోగాకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉంది. వచ్చే 50 రోజులూ ఏపీలో యోగాకు అనుకూల వాతావరణం కల్పించాలి. ఏపీలో కలలు కనేవాళ్ల సంఖ్య తక్కువేం కాదు.. ఆ కలల్ని నిజం చేసేవారి సంఖ్యా తక్కువకాదు. ఏపీ సరైన మార్గంలో నడుస్తోంది. సరైన వేగంతో ముందుకెళ్తోంది.

దీన్ని కొనసాగించాలి. మూడేళ్లలో అమరావతి పనుల్ని పూర్తి చేస్తామని సీఎం అన్నారు. ఆ పనులు పూర్తయ్యాక ఏపీ జీడీపీ ఏ స్థాయికి వెళ్తుందో నేను ఊహించగలను. అది ఏపీ రాష్ట్రం చరిత్ర గతిని మార్చబోతోంది. ఏపీ అభివృద్ధిలో మీ భుజంతో కలిపి నా భుజం కలిపి పనిచేస్తాను. అందరికీ హృదయ పూర్వక శుభాకాంక్షలు అని ప్రధాని తెలిపారు. ఈ కార్యక్రమంలో వేదికపై కేంద్రమంత్రులు వర్మ, చంద్రశేఖర్, రామ్మోమన్ నాయుడు, గవర్నర్ నజీబ్, సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్,మంత్రులు లోకేశ్, కేశవ్,నారాయణ తదితరులు పాల్గొన్నారు.



## బాలికల కోసం కిశోరి వికాసం కార్యక్రమం

: ఉల్లిందకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో జరుగుచున్న కిశోరి వికాసం కార్యక్రమంలో సంచార చికిత్స కార్యక్రమ అధికారి డాక్టర్.రఘు గారు పాల్గొన్నారు, అనంతరం మాట్లాడుతూ అంగన వాడి కేంద్రంలో ఉన్నటువంటి 5 సంవత్సరములలోపు పిల్లలందరిని ఖచ్చితమైన బరువులు,ఎత్తులు తీసి తల్లులకు అవగాహన కల్పించాలని మరియు గర్భిణీ,బాలింతలకు కూడా బరువులు, ఎత్తులు తీసి తల్లులకు పెరుగుదల గురించి మరియు అందుబాటులో చౌకగా లభించే పోషకవిలువలతో నిండిన ఆకుకూరలు,పండ్లు,గుడ్లు,పాలు వంటి ఆహార పదార్థాలను రోజువారిగా తీసుకునేటట్లు మరియు గర్భం దాల్చిన మొదటి రోజు నుంచి రెండు సంవత్సరముల వరకు బలమైన ఆహారము తీసుకొనేటట్లు అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి విజయ్ కుమార్, ఆరోగ్య పర్యవేక్షకులు నాగరాజు గారు, మద్దమ్మ గారు, ఆరోగ్య కార్యకర్త ప్రశాంతి, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ ఆదిలక్ష్మి మరియు ప్రాజెక్షనిస్ట్ ఖలీల్ పాల్గొన్నారు.

## మూగజీవాల దాహార్తిని తీర్చేందుకే నీటి తొట్ల ఏర్పాటు.

రుద్రవరం.వేసవిలో మూగజీవాల దాహార్తిని తీర్చేందుకు నీటి తొట్ల నిర్మాణాలను చేపట్టినట్లు పశుసంవర్ధక శాఖ ఉపసంచాలకులు రమణయ్య తెలిపారు. శుక్రవారం మండల కేంద్రం రుద్రవరంలో నూతనంగా నిర్మించిన నీటి తొట్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మూగజీవాల దాహార్తిని తీర్చేందుకు నీటి తొట్లను నిర్మించడం పాడి రైతులకు ఎంతో ఉపయోగ పడుతుందని ఆయన తెలిపారు. ఆయన వెంట ఎర్రగుడిదిన్నె పశు వైద్యాధికారి మనోరంజన్ ప్రతాప్ , కాంట్రాక్టర్ రాజారావు, ఉపాధి హామీ పథకం టి ఏ లు ,సిబ్బంది పలువురు పాల్గొన్నారు.




## రామానాయుడు స్టూడియోస్‌కు చుక్కెదురు

విశాఖలో ఫిల్మ్ సిటీ కోసం కేటాయించిన భూములను ఇతర అవసరాలకు కూడా వాడుకోవచ్చని అప్పట్లో జగన్ ప్రభుత్వం సురేష్ ప్రొడక్షన్స్‌కు అనుమతి ఇచ్చింది. రామానాయడు స్టూడియో కోసం కేటాయించిన భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం జరుగుతుందని, అందుకే సురేష్ ప్రొడక్షన్స్‌కు కేటాయించిన భూములను రద్దు చేయాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కూటమి ప్రభుత్వం గత ప్రభుత్వ నిర్ణయాన్ని రద్దు చేస్తూ షోకాజ్ నోటీసు ఇచ్చింది. ప్రభుత్వ షోకాజ్ నోటీసును సుప్రీంకోర్టులో సురేష్ ప్రొడక్షన్స్ సవాల్ చేసింది. విచారణ జరిపిన జస్టిస్ అభయ్ శ్రీనివాస్ ఓకా ధర్మాసనం జోక్యం చేసుకునేందుకు నిరాకరించింది. మధ్యంతర ఉపశమనం అడుగుతున్నారని, అది కుదరదని సుప్రీం కోర్టు తేల్చి చెప్పింది. అవసరం అనుకుంటే.. ప్రభుత్వ షోకాజ్ నోటీసుపై సంబంధిత కోర్టును ఆశ్రయించాలని జస్టిస్ జస్టిస్ అభయ్ శ్రీనివాస్ ఓకా పిటిషనర్‌కు సూచించారు. పిటిషన్ ఉపసంహరించుకుంటామని సురేష్ ప్రొడక్షన్స్ కోరగా, ధర్మాసనం అనుమతించింది.

## కులగణన సర్వేలో రేవంత్ విజయం సాధించారు

హైదరాబాద్,మే2

: కులగణన విషయంలో తెలంగాణ బీజేపీ నేతలకు నిద్ర పట్టడం లేదని మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి అన్నారు. అసెంబ్లీలో జరిగిన చర్చలో బీజేపీ, సీపీఐ, బీఆర్ఎస్ కూడా పాల్గొన్నట్లు- తెలిపారు. క్షేత్ర స్థాయికి సర్వే వెళ్ళిందని.. కిషన్ రెడ్డి ఈ విషయం తెలుసుకోవాలన్నారు. ఇంటింటికి అధికారులు వెళ్లి సర్వే చేశారన్నారు. కుల గణనపై కిషన్ రెడ్డి విమర్శలపై స్పందిస్తూ..దీనిపై చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. కులగణనలో రేవంత్ సక్సెస్ అయ్యాడు కాబట్టి డైవర్ట్ చేసి బురద జల్లే ప్రయత్నం చేయకండన్నారు. 100 శాతం సర్వే సక్సెస్ ఫుల్ గా జరిగిందని.. గవర్నర్ కూడా ఆమోదముద్ర వేశారన్నారు. అంటే సర్వే సరిగా జరిగింది అనే కదా..? అని అన్నారు. సర్వే జరిగిన నెల రోజుకు కిషన్ రెడ్డి తెలంగాణలో లేరని అనుకుంటా అన్నారు. అందుకే ఆయనకు కుల గణన మీద పూర్తిస్థాయిలో అవగాహన లేదని జగ్గారెడ్డి అన్నారు. అసెంబ్లీలో మీ ఎమ్మెల్యేలు కూడా ఉన్నారని.. వాళ్ళు కూడా మద్దతు ఇచ్చినట్లు- తెలిపారు. బీజేపీ ఎమ్మెల్యేల మీద కూడా అనుమానం ఉందా..? అని ప్రశ్నించారు. సర్వేలో పాల్గొనని వాళ్ళ కోసం మళ్ళీ సమయం పొడిగించారు కదా..? అన్నారు. కిషన్ రెడ్డి మాటలు నమ్మకండని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కిషన్ రెడ్డికి సెంట్రల్ పార్టీ మొట్టికాయలు వేసిందని.. అందుకే ఈ మధ్య తరచూ ప్రకటనలు ఇస్తున్నారన్నారు. కేంద్రం నిర్ణయం తీసుకునే సమయంలో ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఉండటాన్ని జీర్ణించుకోలేకపోతున్నారని చెప్పారు. రాజకీయ విమర్శలు మానుకోండన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో రికార్డ్స్ మరియు రిపోర్ట్స్ తప్పనిసరి

(హాస్పిటల్) జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి .శాంతికళ గారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గార్గేయపురం ను సందర్శించి రికార్డ్స్ మరియు రిపోర్ట్స్ ను పరిశీలించారు, టీకాలు నిల్వవుంచు యంత్రాలను , కాన్పుల గదిని , ల్యాబ్, మందుల గధిని మరియు వార్డ్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యాధికారులు మరియు సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి అవసరమైన ఆరోగ్య సేవలు అందించాలని, ఆ వివరాలను సంబందిత రిజిస్టర్ మరియు పోర్టల్ నందు నమోదు చేయాలని తెలిపారు. పాము కాటు మరియు కుక్క కాటు కు సంబందించిన మందులను




పరిశీలించారు. సాదారణ కాన్పులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రములోనే నిర్వహించాలని ఒక వేల ఏదేని ప్రమాకర లక్షణాలు ఉన్నటైతే త్వరితంగా జిల్లా సర్వజన ఆసుపత్రికి రెఫర్ చేయాలని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రము యెక్క పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమములో %ఐజుమీ% శ్రీనివాసులుశెట్టి, ఆరోగ్య విద్యా భోదకురాలు పద్మావతి , స్టాఫ్ నర్స్ నిర్మలా రాణి పాల్గొన్నారు.

## నత్తనడకన ఉప్పల్ ఫ్లై ఓవర్

ప్రాజెక్టు వేగవంతంగా పూర్తయ్యేలా వెంటనే భూమి సేకరణ పూర్తిచేయాలని ఆయన అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సుమారు రూ. 400 కోట్ల వ్యయంతో నిర్మితమైన అంబర్‌పేట ÷-లఫైఓవర్‌ను మే 5న కేంద్ర రోడ్లు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అధికారికంగా ప్రారంభించనున్నారు. ఈ సందర్భంగా వంతెన కింద రోడ్డుపై ప్రజలకు అసౌకర్యం కలగకుండా ముందస్తు ఏర్పాట్లు- చేయాలని సంబంధిత అధికారులను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఆదేశించారు. కాగా.. మరోవైపు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ అభివృద్ధిలో మొదట ప్రతిబింబించేది హైదరాబాద్ అని.. అభివృద్ధి అంటే కేవలం హై-టె-క్ సిటీ- కాదని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. ఓల్డ్ సిటీ-, గౌలిగూడ, అంబర్ పేట్, సనత్ నగర్, ఖైరతాబాద్, సికింద్రాబాద్ వంటి ప్రాంతాలూ కీలకమని తెలిపారు. నిధుల కొరత లేకుండా చూసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. డ్రింకింగ్ వాటర్, డ్రైనేజీ వంటి సమస్యలు బస్తీల్లో రొటీన్ అయ్యాయన్నారు.నగరంలో అవసరమైన ప్రతిచోట స్ట్రీట్ లైట్స్, రీస్టోరేషన్ తక్షణ చర్యలు అవసరమని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైటెక్ సిటీతో పాటు ఓల్డ్ సిటీ అభివృద్ధిపై సమాన దృష్టితో ముందుకు సాగాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. మెట్రో రైలు ప్రాజెక్టులో అఫ్జల్‌గంజ్ వరకే పరిమితమైన ఫస్ట్ ఫేజ్‌ను విస్తరించాలన్నారు. సెకండ్, థర్డ్, ఫోర్త్ ఫేజ్‌ల కోసం ప్రతిపాదనలు వెంటనే కేంద్ర ప్రభుత్వానికి రాష్ట్రం పంపించాలన్నారు.

## మూడేళ్లలో అమరావతి నిర్మాణం

అమరావతి,మే2(ఆర్ఎన్ఎ): మూడేళ్లలో అమరావతి నిర్మాణం పూర్తి చేసి, తిరిగి ప్రధాని మోడీతోనే ప్రారంభిస్తామని సిఎం చంద్రబాబు చెప్పారు. 5 కోట్ల మంది ఆంధ్రప్రదేశ్ ప్రజలు అమరావతి నా రాజధాని అని చెప్పుకునేలా అభివృద్ధి చేస్తామన్నారు. ప్రధాని మోడీ, కేంద్ర సహకారంతో అమరావతిని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. మూడేళ్లలో అమరావతి నిర్మాణ పనులు పూర్తి చేస్తామని.. మళ్లీ అప్పుడు అమరావతి ప్రారంభోత్సవానికి కూడా మోడీనే రావాలని కోరారు. సకల హంగులతో ప్రపంచం మెచ్చే విధంగా అమరావతిని తీర్చిదిద్దుతామని అన్నారు. ప్రపంచంలోని అన్ని ప్రధాన నగరాలకు అమరావతిని అనుసంధానిస్తామని చెప్పారు. 5 లక్షల మంది విద్యార్థులు అమరావతిలో చదువుకునేలా ఏర్పాట్లు చేస్తామని అన్నారు. ప్రపంచంలోనే అత్యంత ఆధునిక నగరంగా నిర్మిస్తామని అన్నారు. ఇందుకు కట్టుబడి పనిచేస్తామని అన్నారు. అమరావతి పునర్నిర్మాణ కార్యక్రమంలో ఆయన ఈ ప్రకటన చేశారు.


## కాంగ్రెస్ రంగు తేలిపోయింది

భారాస మొదలుపెట్టిన బసవేశ్వర, సంగమేశ్వర ప్రాజెక్టుల నిర్మాణాలను కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా పక్కనపెట్టి జహీరాబాద్ నియోజకవర్గానికి అన్యాయం చేసిందన్నారు. ప్రాజెక్టులు పూర్తయితే జిల్లా మొత్తం సాగునీటితో సస్యశ్యామలం అవుతుందని పేర్కొన్నారు. సంగారెడ్డి జిల్లా అభివృద్ధిని రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. సంగమేశ్వర, బసవేశ్వర ప్రాజెక్టులు పూర్తి చేయడానికి భారాస పోరాటం చేస్తుంది. తాగు, సాగునీరు కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. భారాస హయాంలో వచ్చిన నీళ్లు ఇప్పుడు ఎందుకు రావడం లేదు? పాలనా వైఫల్యం, కాంగ్రెస్ నిర్లక్ష్యం ప్రజలకు శాపంగా మారింది. వాళ్ల మోసం ప్రజలకు తెలిసిపోయింది. మళ్లీ వచ్చేది భారాస ప్రభుత్వమే. తెలంగాణ అభివృద్ధి మాతోనే సాధ్యమవుతుందని హరీశ్ రావు తెలిపారు. జహీరాబాద్ నియోజకవర్గంలోని న్యాల్‌కల్ మండలం రత్నాపూర్ గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హరీశ్‌రావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జహీరాబాద్ నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేసిందన్నారు. సంగారెడ్డి జిల్లా అభివృద్ధిని నిర్లక్ష్యం చేస్తున్నదని విమర్శించారు. సంగమేశ్వర ప్రాజెక్టు పూర్తయితే జిల్లా మొత్తం సాగు నీటితో సస్యశ్యామలం అవుతుందని చెప్పారు. బసవేశ్వర ప్రాజెక్టు పూర్తి చేయడానికి బీఆర్ఎస్ పోరాటం చేస్తుందని వెల్లడించారు. తాగు, సాగు నీరు కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, బీఆర్ఎస్ ఉన్నపుడు వచ్చిన నీళ్ళు ఇప్పుడు ఎందుకు రావడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీలో చేరినవారిలో మాజీ ఎంపీటీ-సీ దేశీటి పటేల్, రవి కుమార్, మాజీ సర్పంచ్ తుకారాం, భాస్కరం, సంగశేటి, సంజీవ్, అమృత్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మన్ శివకుమార్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్ల నిర్వహణపై అభిప్రాయం తెలుపండి- నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు

నగరపాలక సంస్థ

నగరంలోని అన్న కాంటీన్ల నిర్వహణపై ప్రజలు అభిప్రాయం తెలుపాలని నగరపాలక కమిషనర్ యస్.రవీంద్ర బాబు కోరారు. శుక్రవారం పరిమళ నగర్‌లోని అన్న క్యాంటీన్‌ను కమిషనర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న ప్రజలను ఆహార రుచి అడిగి తెలుసుకున్నారు. ప్రతి అన్న క్యాంటీన్ వద్ద క్యూఆర్ కోడ్ ఉంటుందని, దానిని స్కాన్ చేసి ప్రజలు తమ అభిప్రాయాలను తెలుపవచ్చని సూచించారు. వాటి ఆధారంగా అన్న క్యాంటీన్‌లను మరింత మెరుగుపరిచేందుకు అవకాశం ఉందన్నారు.



# సంపాదకీయం

## అమరావతి అద్భుత నగరం కావాలి !

శుక్రవారం 2-5-2025

అమరావతి సాకారం కాబోతున్నది. ప్రధాని మోడీ పునర్నిర్మాణ పనుల్లో పాల్గొనడం...ఏడాది కాలంగా చంద్రాబు అమరావతి పునర్నిర్మాణానికి అహర్నిశలు కష్టపడడంతో ఆంధ్రప్రదేశ్ కీలక మైలురాయిని చేరుకుంది. నిజానికి జగన్ తన ఐదేళ్ల పదవీకాలంలో అమరావతిని నిర్మించివుంటే చరిత్ర గుర్తించేది. ఇప్పుడు అమరావతి చరిత్రలో జగన్ చోటులేకుండా చేసుకున్నారు. అంతేగాకుండా మూడు రాజధానులు అంటూ ఐదేళ్లూ కాలం వెళ్లదీసారు. చంద్రబాబు విజన్‌కు జగన్ ఆలోచనకు ఎంతో వ్యత్యాసం ఉంది. చంద్రబాబును కాదనుకుని ఒక్క ఛాన్స్ అని అభ్యర్థించిన జగన్‌కు పట్టం కట్టడం ద్వారా ఆంధ్రప్రదేశ్ ఓ పదేళ్లు వెనక్కి పోవడమే గాకుండా అప్పులకుప్పగా మారింది. అప్పులు చేసిన జగన్ ఆంధ్రప్రదేశ్‌ను అంధకారంలో ముంచారు. యువకుడైన జగన్‌కు నిజంగానే మంచి ఆలోచనలు ఉండివుంటే ఎపి భవిష్యత్ మరోలా ఉండేది. విజన్ ఉండాలి. పట్టుదల ఉండాలి. ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా పనులు చేయగలగాలి. బటన్ నొక్కి అప్పులు చేసిన జగన్ విజన్ లేని నేతగానే నిలిచిపోతాడు. ప్రజలు వ్యక్తిగత ప్రయోజనాలతో పాటు సమిష్టి ప్రయోజనాలు కూడా ఆశిస్తారు. విద్య,వైద్యం, నీరు,రోడ్లు వంటి సౌకర్యాలపై ప్రభుత్వాలు ఎప్పుడూ ప్రయత్నాలు సాగుతుండాలి. అందుకే ఇవేవీ లేకపోవడం వల్లనే జగన్ ఐదేళ్ల పాలనలో అనేక అనర్థాలు జరిగాయి. ప్రజలపై అప్పుల భారం పడింది. అందుకే మళ్లీ అమరావతిని రాజధానిగా పునర్నిర్మిస్తామని తెలుగుదేశం కూటమి హామీ ఇచ్చింది. అధికారంలోకి రావడంతో అది సాకారం కాబోతున్నది. గత పదేళ్లుగా రాజధాని అన్నది లేకుండా పోయింది. అమరావతిని దెబ్బతీసిన జగన్ చరిత్రలో నిలిచిపోతారు. రాజధాని లేకుండా చేశారు. జగన్ ఐదేళ్ల పాలనా కాలంలో ఎపి రాజధాని ఏది అని అడిగితే చెప్పే పరిస్థితి లేకుండా పోయింది. మూడు రాజధానులా అంటే అదీ లేదు. తలలేని మొండెంలా ఆంధ్రప్రదేశ్ గత ఐదేళ్లుగా కొనసాగింది. జగన్ అధికారంలోకి వస్తే ఇలాంటి దుర్గతి వస్తుందని ఎవరుకూడా ఊహించి ఉండలేదు. అభివృద్ధి వికేంద్రీకణ వేరు..రాజధాని వేరు అన్న స్పృహలో లేకుండా జగన్ పాలన సాగించారు. రాజధాని కోసం భూములు ఇచ్చిన పలువురు రైతులు, మహిళలు కోర్టులు చుట్టూ తిరగడంతోనే సరిపోయింది. కేసులతో వారిని కోర్టులకే పరిమితం చేస్తే ఇక ఉద్యమంలో కనిపించరన్న ఎత్తుగడతో జగన్ ఎపిని అందకారంలోకి నెట్టారు.రాజు తలచుకుంటే దెబ్బలకు కొదవా అన్న చందంగా కేసులకు కొదవ లేకుండా పోయింది. జగన్ తన ఐదేళ్ల పాలనాకాలంలో కనీసం రైతులతో మాట్లాడ కుండా, వారి అభిప్రాయాలు తెలుసుకోకుండా తీసుకున్న నిర్ణయం కారణంగా ఎపి తీవ్రంగా నష్టపోయింది. మొత్తంగా అస్తవ్యస్థ పాలన సాగించారు. హైదరాబాద్ హైటెక్ సిటీ నిర్మాణ సమయంలో చంద్రబాబు నిర్ణయంతో ఇప్పుడు హైదరాబాద్ ఎలా అభివృద్దిలో పెనవేసుకు పోయిందో కళ్లకు కనిపిస్తోంది. రేపటి అమరావతిలోనూ ఇదే కనిపిస్తుంది. విభజనకు గురైన 13 జిల్లాల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అనివార్యంగా ఇప్పుడు కొత్త రాజధానికి శ్రీకారం చుడుతోంది. ఓ ఐదేళ్ల తరవాత అమరావతితో రూపురేఖలు మారుతాయి. భారత్‌లో ఓ అద్భుత నగరం ఆవిష్కృతం అవుతుందనడంలో సందేహం అవసరం లేదు. ఉమ్మడి ఎపిలో హైదరాబాద్ అనేది తెలుగు వారికి ఒక విద్యా, వ్యాపార, నివాస, ఉపాధి వనరుగా మారిపోయింది. విశాఖపట్నం, విజయవాడ ఆ స్థాయి నగరాలు కావు కనుకనే చంద్రబాబు కొత్త రాజధానికి శ్రీకారం చుడుతున్నారు. చంద్రబాబును తిట్టి పోసుకుంటున్న వారే రేపు స్తుతిస్తారు. విశాలమైన సముద్ర తీరంతో పాటు, పలు విమానాశ్రయాలు, ఓడరేవులు ఉన్న ఎపి ఇక అమరావతితో మరింతగా అలరారడం ఖాయం. హైదరాబాద్ లాంటి విస్తృత అవకాశాలు గల ఒక నగరం ఆంధ్రకు లేని లోటును
అమరావతి తీర్చనుందనడంలో సందేహం లేదు. అంతేకాదు అంతర్జాతీయనగరంగా హైదరాబాద్÷-కు పోటీగా విస్తరిస్తుందనడంలోనూ సందేహం అవసరం లేదు. నిజానికి జగన్ అధికారంలోకి రాకుండా ఉండివుంటే ఈపాటికి అమరావతి సాక్షాత్కరించేది. అమరావతి అంటే... లక్షలాదిగా నివసించే ప్రజలు, ప్రపంచస్థాయి పెద్ద పెద్ద వ్యాపార, వాణిజ్య భవనాలు, పబ్లిక్ పార్క్‌లు, వినోద కేంద్రాలు, ఐకానిక్ నిర్మాణాలు, సువిశాలమైన రహదారులు, నైట్ లైఫ్ వినోద కార్యకలాపాలు అందించే సఫారీ టూర్ల వెసులుబాట్లు, టూరిస్ట్ ఆకర్షణలు. ఇవేగాక అంతర్గత రవాణా సదుపాయాలువంటివన్నీ అందుబాటులోకి వస్తాయి. అనేక సదుపాయాల సముదాయంగా అమరావతి పేరిట ఒక మహానగరం నిర్మించాలన్న చంద్రబాబు నాయుడు సంకల్పం అభినందనీయం. ప్రపంచంలో అనేక నగరాలను తిరిగి, అధ్యయనం చేసిన అనుభం చంద్రబాబుది. ఆయన తన రాజకీయ జీవితం కన్నా తన పేరు చిరస్థాయిగా నిలవాలని ఆకాంక్షించే వ్యక్తి. చంద్రబాబు దార్శనికుడు కావడం వల్ల ప్రపంచ స్థాయి నగరంగా 'అమరావతి'కి బలమైన పునాదులు వేస్తున్నారు. తన దార్శనికతతోనే అమరావతిని ఓ అద్భుత వాణిజ్య నగరంగా తీర్చిదిద్దే పనిలో ప్రధానిని ఆహ్వానించి పునాది వేయించడం,పునరావిష్కృతం చేయడం చరిత్రలో నిలిచే మహోజ్వల ఘట్టం. ఇది పూర్తిగా సాకారం కావడానికి కనీసం ఓ దశాబ్ద కాలం పట్టవచ్చు. అప్పటి వరకు చంద్రబాబును ప్రలజు ఆదరిస్తే ఎపిని అగ్రభాగాన నిలబెట్టే ప్రయత్నం చేస్తారు. చంద్రబాబు నాయుడు దార్శనికతకు సజీవ సాక్ష్యంగా చరిత్రలో అమరావతి నగరం నిలిచిపోతుంది. కృష్ణా పరివాహక ప్రాంతంకావడం నీటికొరత లేకుండా అమరావతి అలరారుతందనడంలో సందేహం లేదు. అమరావతి భారతదేశంలో అద్భుత నగరంగా నిలిచిపోతే తెలుగువారందరికీ గర్వకారణమే.

# సామాజిక సంస్కర్త భగవద్ రామానుజులు

## -రామానుజుల జయంతి సందర్భంగా

తిరుమల,మే4

భగవద్ రామానుజాచార్యులు వెయ్యేళ్ల క్రితమే సమానత్వాన్ని బోధించి గొప్ప సంఘసంస్కర్తగా నిలిచారు. అప్పటికాలమాన పరిస్థితులకు అనుగుణంగా వైష్ణవ ఆలయాల్లో పూజా విధానాలను ఏకీకృతం చేసిన ఘనత రామానుజులవారికే దక్కింది. భారతీయ సనాతనధర్మంలో అద్వైతాన్ని శ్రీ ఆదిశంకరాచార్యులు, ద్వైతాన్ని శ్రీ మధ్వాచార్యులు, విశిష్టాద్వైతాన్ని శ్రీ రామానుజా చార్యులు బోధించి ఆధ్యాత్మిక బీజాలను నాటారు. భగవద్ రామానుజాచార్యులు సాక్షాత్తు ఆదిశేషుని అంశంగా భావిస్తారు. రామానుజాచార్యులు శాస్త్రాన్ని, సంప్రదాయాన్ని పటిష్టంగా అమలుచేసి ఆలయాలను అభివృద్ధి చేశారు. తిరుమల శ్రీవారి ఆలయమే ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. ప్రత్యేకించి దళితులకు చాపకూడు అమలుచేసి వారిని అంటరానితనం నుంచి దూరం చేశారు. వారికి కూడా నారాయణ మంత్రోపదేశం చేశారు.

శ్రీభాష్యకారుడై, విశిష్టాద్వైత సిద్ధాంతాన్ని స్థిరముగ నిలిపిన ధీశాలి రామానుజులవారు. కలియుగంలో వేంకటేశుడే గతి అని చాటిన గురువు ఆయన. కొండను ఆదిశేషుడని భావించి మోకాలుతోటే కొండనెక్కిన భక్తి పరుడు. కేవలం మనకే కాక శంఖ చక్రా క్రియాది కార్యాలను స్వామికి చేసి ఆచార్యుడంటే ఇతనే అని అనిపించుకున్న వారు ఆయన. స్వామికి ఊర్ధ్వపుండ్రమును ధరింపజేసి లోకానికి ఆయన శోభను ప్రకాశింప జేసాడు. వేంకటేశ్వరుడిని లోకానికి ప్రకటింపజేసి అక్కడ ఆలయ నిర్వహణను భగవత్ రామానుజులవారు చక్కపరిచారు. కొండపై పూలు స్వామికి తప్ప ఇతరులకు అర్హతలేదు అని నియమం ఏర్పాటు చేసారు. నీలకంఠుడిచే పూజింపబడ్డ నారసింహ మూర్తికి ఆరాధనాలోపం జరగకూడదని శ్రీనివాసుని ధివ్య విమానమునకు అభిముఖంగా నారసింహ మూర్తిని ప్రతిష్ఠించారు. దేవాలయం చుట్టు తిన్నని మాడ వీధులను నిర్మించి ఉత్సవములను కొండపై జరిగేట్టు చేసారు. అక్కడ



నిత్యారాధనకు అర్చకులని ఏర్పాటు చేసారు. కొండపై మృతకళేబరములకు దహన సంస్కారం జరపరాదు అని నియమం ఏర్పరిచారు. మాడ వీధుల యందు పాదరక్షలు ధరింపరాదని నియమం ఏర్పరిచారు. రామానుజులవారు తిరుమల నంబి వద్ద రోజు రామాయణం నేర్చుచుండగా కొండ క్రింద లక్ష్మణహనుమత్సుగ్రీవాంగద సహితముగా శీరామచంద్ర మూర్తి విగ్రహముగా స్వామి దర్శనమిచ్చాడు. ఆమూర్తికి సీతను జతచేసి ఆరాధన, కళ్యాణము నిత్యంగా జరిగేట్టు నియమం ఏర్పరిచారు. వరాహమూర్తికి ఉత్సవ మూర్తిని ఏర్పరిచి విశేషోత్సవములు జరిగేట్టు నియమం ఏర్పరిచారు. శ్రీనివాసుడికి ఇష్టమైన దివ్య ప్రబంధ గానములని తోమాల సేవగా ఏర్పరిచారు. ఆలయానికి ఎదుట జీయరుకు నివాసం ఏర్పరిచి తానారాధించిన శీరామచంద్ర మూర్తి విగ్రహముగా స్వామి దర్శనమిచ్చాడు. ఆమూర్తికి సీతను జతచేసి ఆరాధన, కళ్యాణము నిత్యంగా జరిగేట్టు నియమం ఏర్పరిచారు. వరాహ మూర్తికి ఉత్సవ మూర్తిని ఏర్పరిచి విశేషోత్సవములు జరిగేట్టు నియమం ఏర్పరిచారు. శ్రీనివాసుడికి ఇష్టమైన దివ్యప్రబంధ గానములని తోమాల సేవగా ఏర్పరిచారు. తిరుమలలో ఆచార విశేష వ్యవస్థల ధర్మ పరిరక్షణకు తగు వ్యక్తులను ధర్మరక్షకులుగా నియమించారు. సర్వలోక హితకరమైన శ్రీమద్రామానుజాచార్యుని దివ్యాజ్ఞ సమస్త దేశములయందు, దిక్కులయందు, అన్ని కాలములయందు అప్రతిహతంగా వర్థిల్లుతున్నాయి.

## అమరావతికి వస్తున్న ప్రధానికి స్వాగతం

### ఎక్స్ వేదికగా పోస్ట్ చేసిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్

అమరావతి,మే2( ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మాణ పనుల పున: ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ కి మన: పూర్వకంగా స్వాగతం పలుకుతున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం 'ఎక్స్' వేదికగా పోస్టు చేశారు. రాష్ట్ర ప్రజల కలల రాజధాని నిర్మాణాన్ని సాకారం చేయడానికి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారం మరువలేనిదన్నారు. ఎపిలో ప్రతి పౌరుడికీ ఉద్యోగ, ఉపాధి అవకాశాలు సృష్టించే ప్రజా రాజధానిగా అమరావతి ఆవిష్కృతం అవుతుందని, సంపద సృష్టితో రాష్ట్రానికి ఒక చోదక శక్తిగా నిలబడుతుందని పేర్కొన్నారు. ఇందుకు సహకరిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి రాష్ట్ర ప్రజల తరపున కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజా రాజధాని అమరావతి నిర్మాణ పనులను పున: ప్రారంభించేందుకు రాష్ట్రానికి విచ్చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీకి హృదయపూర్వక స్వాగతం పలుకుతున్నట్లు- డిప్యూటీ- సీఎం పవన్ కల్యాణ్ ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్షలకు ప్రతిరూపంగా రూపుదిద్దుకుంటున్న ప్రజా రాజధాని పునర్నిర్మాణాన్ని ప్రారంభిస్తున్నందుకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.(

# కాశ్మీర్‌లో విస్తృత గాలింపు చర్యలు

## ముస్తాక్ ఇంట్లో విరివిగా సోదాలు

శ్రీనగర్,మే2(

పహల్గాం దాడి తర్వాత కశ్మీర్‌లో భద్రతా దళాలు గాలింపు చర్యలను వేగవంతం చేశాయి. ఇప్పటికే తప్పించుకున్న నలుగురు ముష్కరుల కోసం గాలింపు చేపట్టిన బలగాలు, వారి మూలాలను ఆరా తీస్తున్నాయి. తాజాగా ఐసీ 814 విమానాన్ని హైజాక్ చేసిన అల్ ఉమర్ ముజాహిద్దీన్ చీఫ్ ముష్తాక్ అహ్మద్ జర్గర్‌ను ఉగ్రవాదులు విడిపించిన నేపథ్యంలో అతని ఇంట్లోను భద్రతా దళాలు సోదాలు చేశాయి. ప్రస్తుతం అతడు పాకిస్థాన్‌లో ఉంటున్నాడు. కీలక ఆధారాల కోసం సోదాలు చేపట్టారు. గత వారం 60 ఇళ్లపై ఎన్‌ఐఏ బృందాలు దాడులు నిర్వహించాయి. ఈసందర్భంగా మొత్తం ఇప్పటివరకు 1900 మందిని ప్రశ్నించాయి. పహల్గాం దాడికి సంబంధించి సీన్ రీ కన్‌స్ట్రక్షన్ చేసేందుకు ఎన్‌ఐఏ అత్యాధునిక విధానాలు వినియోగిస్తోంది. శాటిలైట్ ఇమేజ్‌లు, డ్రోన్ దృశ్యాలు, బాధితులు, గుర్రపు స్వారీ ఆపరేటర్ల నుంచి సమాచారం సేకరిస్తోంది. దీంతోపాటు- దాడి జరిగిన ప్రదేశాన్ని హైరిజల్యూషన్ 3డీ మోడల్‌ను కూడా తయారుచేస్తున్నట్లు- తెలుస్తోంది. ఈ మోడల్ దర్యాప్తును కోర్టులో విచారణకు ఉపయోగించనుంది. ఘటనా స్థలం నుంచి ఇప్పటివరకు 40 ఖాళీ తూటాలను దర్యాప్తు బృందాలు స్వాధీనం చేసుకొన్నాయి. అంతేకాదు.. మొబైల్ టవర్స్ నుంచి పాత డేటాను మొత్తం దర్యాప్తు బృందాలు వెలికితీస్తున్నాయి. బైసరన్ లోయలో పర్యాటకులను హత్య చేయాలన్న పథకాన్ని ప్రాథమికంగా లష్కరే తోయిబా రూపొందించిందని జాతీయ దర్యాప్తు సంస్థ ప్రాథమికంగా నిర్ధరణకు వచ్చింది. దీనికి ఐఎస్‌ఐ ఆపరేటివ్‌లు సాయం చేయగా.. దీనికి పాక్‌లోని లష్కరే ప్రధాన కార్యాలయంలో తుదిరూపు వచ్చింది. ఈ
మొత్తం దాడికి లష్కరే ఉగ్రవాది హాషీమ్ ముసా, అలీభాయ్‌లు కేంద్రంగా నిలిచినట్లు అంచనా వేసింది. వీరిద్దరూ పాక్ జాతీయులే. ఈ ఉగ్రవాదులకు 2024లో జరిగిన గగనగర్ ఉగ్రదాడితో సంబంధం ఉందని దర్యాప్తు బృందాలు బలంగా విశ్వసిస్తున్నాయి. అయితే వీరు చీనాబ్ లోయ వైపు నుంచి వచ్చి ఉండనందున, అటువైపు వెళ్లి ఉండకపోవచ్చని భావిస్తున్నాయి. ఇకపోతే ?వరుసగా 8వ రోజు కూడా పాక్ కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించింది. అంతర్జాతీయ సరిహద్దుల వెంట కాల్పులు జరిపింది. వీటిని భారత్ బలంగా తిప్పికొట్టింది. దీంతోపాటు సరిహద్దుల వెంట ఉన్న బంకర్లను శుభ్రం చేసి.. స్థానికులు ఆశ్రయం పొందేందుకు వీలుగా సిద్ధం చేస్తున్నారు.

# పాక్ గగనతలం మూసివేత

## ఎయిరిండియాకు భారీ నష్టాలు



న్యూఢిల్లీ,మే2

పహల్గామ్ ఉగ్ర దాడి తర్వాత పాకిస్థాన్-భారత్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు చోటుచేసుకున్న క్రమంలో పాక్ గగనతలం మూసివేతతతో ఎయిరిండియాకు భారీగా నష్టాలు వస్తున్నాయి. పాకిస్థాన్‌పై భారత్ కఠిన నిర్ణయాలు తీసుకుంది. సింధు జలాలను నిలిపివేసింది. అనంతరం పాకిస్థాన్ వీసాలను రద్దు చేసింది. అంతేకాకుండా అటారీ సరిహద్దు మూసివేసింది. దీనికి బుదులగా పాకిస్థాన్ తన గగనతలాన్ని మూసివేసింది. తమ వైపు విమానాలు రాకుండా అడ్డుకుంది. అయితే దీని కారణంగా ఎయిరిండియా భారీ నష్టాలను ఎదుర్కొంది. పాక్ గగనతలం ఏడాది పాటు మూసివేతతో ఎయిరిండియా సంస్థకు రూ.5 వేల కోట్ల వరకు నష్టం వాటిల్లనుందని జాతీయవార్తా సంస్థ వెల్లడించింది. ఎయిరిండియా సహా ఇండిగో, స్పైస్‌జెట్ వంటి విమానయాన సంస్థలు తాజాగా సూచనలు, సలహాలను పౌర వైమానిక శాఖకు తెలియజేశాయి. ఈ నేపథ్యంలో వీటిని పరిశీలించి తగిన పరిష్కారం వెతికే పనిలో ఆ శాఖ నిమగ్నమైంది. ఏడాది పాటు పాక్ గగనతలం మూసివేస్తే సుమారు 600 మిలియన్ డాలర్లు అంటే రూ.5 వేల కోట్ల నష్టం వాటిల్లుతుందని ఎయిరిండియా పేర్కొంది. ఈ నేపథ్యంలో వైమానిక సంస్థ పలు ప్రత్యామ్నాయ మార్గాలపై దృష్టిపెట్టాయి. ప్రస్తుతం దేశంలో ఎయిరిండియా, ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్, ఇండిగో, స్పైస్‌జెట్, ఆకాశా ఎయిర్ అంతర్జాతీయ సర్వీసులను నడుపుతున్నాయి. వైమానిక సంస్థలకు వారానికి రూ.77 కోట్ల అదనపు భారం పడొచ్చని అంచనా వేస్తున్నారు. ఇక భారత్ కూడా గత బుధవారం నుంచి పాకిస్థాన్ విమానాలకు మే 23వ తేదీ వరకు గగనతలం మూసివేసింది. ప్రస్తుతం రెండు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి.

# దారెత్తిస్తున్న ఎండలు

## బయటకు రావడానికే జంకు

నిజామాబాద్,మే2

జిల్లాలో రాష్ట్రంలోనే రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. దాదాపు 42డిగ్రీలకుఎ చేరువలో నమోదు అవుతున్నాయి. దీంతో ప్రజలు బయటకురావడానికే జంకుతున్నారు. వేడి, ఉక్కపోత ఉండటంతో బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. ఎండవేడిమితో అప్రమత్తంగా ఉండాలని, జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. పని నిమిత్తం ఎండలో బయట వెళ్లినప్పుడు తప్పనిసరిగా రక్షణ కవచాలు ధరించాలని, కళ్లకు రక్షణగా కళ్లద్దాలు, నెత్తిన టోపీ, వేడిగాల్పుల నుంచి చెవులు, ముక్కుకు రక్షణగా రుమాలు కట్టుకోవాలని చెబుతున్నారు. వడదెబ్బ తగలకుండా ఎక్కువ నీరును విడతల వారీగా తాగాలని, పుచ్చకాయలు, కొబ్బరినీళ్లు, పండ్లరసాలు ఎక్కువగా తీసుకోవాలని పేర్కొంటున్నారు. ఓఆర్ఎస్ పొట్లాలు దగ్గర ఉంచుకుంటే ఉత్తమం. వృద్ధులు, గర్భిణులు, బాలలు ఎండలో వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. దీంతో చాలామంది తమ పనులు వాయిదా వేసుకుంటున్నారు. ఎండ లేని సమయంలో అంటే ఉదయం 9 లోపు, సాయంత్రం 6 తర్వాత తమ పనులు చేసుకోవడానికి ప్రణాళిక రూపొందించుకుంటున్నారు. ఎప్రిల్‌లోనే మండుతున్న ఎండలు మే నాటికి ఎలా ఉంటాయోనన్న భయం సర్వత్రా వ్యక్తమవుతున్నది. వచ్చే వారంలో ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల మేరకు నమోదయ్యే అవకాశాలున్నాయని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు. ఈ కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వెళ్లినా ఎండ వేడి నుంచి తట్టుకునేందుకు జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. మే నెలలో వడగాల్పులు ఎక్కువగా వీచే అవకాశాలు ఉన్నాయని అధికారులు భావిస్తున్నారు. తీవ్రమైన ఎండలతో రహదారులన్నీ నిర్మానుష్యంగా మారి ఎడారిని తలపింపజేస్తున్నాయి. కోల్‌బెల్ట్ ఏరియాలు ఎండలు మండుతున్నాయి. రామగుండం, పెద్దపల్లి, గోదావరిఖని తదితర ప్రాంతాల్లో ప్రజలు అల్లాడుతున్నారు. ఉదయం ఎనిమిది దాటితేనే ఎండలు భగ్గుమంటున్నాయి.. నాలుగు రోజులుగా భానుడు తీవ్రరూపం దాల్చుతున్నాడు.. పది దాటితే బయటికి వెళ్లాలంటేనే జనాలు జంకుతున్నారు. దీంతో ఉక్కబోతతో ఉక్కిరిబిక్కిరవుతున్నారు. మధ్యాహ్నం వేళ ప్రధాన రోడ్లన్నీ నిర్మాణుష్యంగా మారుతున్నాయి. మున్ముందు ఉష్ణోగ్రతలు పెరిగే అవకాశం ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. గత మూడు రోజులుగా ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలను దాటుతున్నాయి. రోజంతా భానుడు ప్రతాపం చూపిస్తుండడంతో సాయంత్రం 6 గంటల వరకు వేడి గాలులు వీస్తున్నాయి. సూర్యుడు తన ప్రతాపాన్ని చూపుతున్నాడు. ముఖ్యంగా వాతావరణం ఒక్కసారిగా వేడెక్కుతుండడంతో నగరంలోని ప్రధాన రహదారులన్నీ మధ్యాహ్నం నిర్మానుష్యంగా మారుతున్నాయి. అనునిత్యం రద్దీగా ఉండే టవర్‌సర్కిల్‌తో పాటు, ఇతర ప్రాంతాలు వెలవెలబోతున్నాయి.

# పాలమూరుకు ద్రోహం చేస్తున్న రేవంత్

**పాలమూరు-రంగారెడ్డిపై అడుగు ముందు పడదే**

**మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విమర్శలు**

హైదరాబాద్,మే2(

పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న వైఖరిని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తీవ్రంగా విమర్శించారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. పాలమూరు బిడ్డ అని చెప్పుకునే సీఎం రేవంత్ రెడ్డి, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుపై ఒక్క అడుగు ముందుకు వేయకపోవడం మాతృద్రోహం కాదా అని ఆయన ప్రశ్నించారు. ఏడాదిన్నర కాలంగా తట్టె-డు మన్ను కూడా ఎత్తని ప్రభుత్వం ప్రాజెక్టుపై ప్రాధాన్యం లేకుండా వ్యవహరిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్యాకేజీ 3లో కేవలం 8 కిలోమీటర్ల కాలువ మాత్రమే మిగిలి ఉండగా, దానికి సంబంధించిన కాంట్రాక్ట్‌ను ఆంధ్రప్రదేశ్‌కు చెందిన టీ-డీపీ నేతకు అప్పగించడం అనుమానాస్పదమని నిరంజన్ రెడ్డి ఆరోపించారు. ఆ కాంట్రాక్టును ప్రారంభించకపోవడానికి అక్కడి రాజకీయ నాయకుల ఒత్తిడి ఉందేమో అనిపిస్తోందని అన్నారు. ప్రాజెక్టు కోసం 27,000 ఎకరాల భూసేకరణ జరగగా, కేవలం 100 ఎకరాలు మాత్రమే మిగిలివున్నాయని తెలిపారు. ప్రజలకు పాలమూరు ప్రయోజనాలు త్వరగా అందకూడదనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ పనులను నిర్లక్ష్యం చేస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. ప్రాజెక్టుకు సంబంధించి ప్రస్తుత పరిస్థితిని సమీక్షించేందుకు నిపుణుల కమిటీ-ని ఏర్పాటు- చేయాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు. డిండి పనులను హడావిడిగా ప్రారంభించడం అనవసరం. తక్కువ ఖర్చుతో పూర్తయ్యే ప్రాజెక్టును నీటి పారుదల శాఖ మంత్రి ఎందుకు సమీక్షించడం లేదని నిలదీశారు. శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు చేపట్టాల్సిన సమయంలో, జూరాల నుంచి కొడంగల్ ఎత్తిపోతల చేపట్టడం అనేది కక్షసాధింపు చర్య అని ఆయన ఆరోపించారు. ప్రస్తుతం జూరాలలో నీరు వదులుకోవడం వల్ల ప్రాజెక్టు డిజైన్ ప్రమాదంలో పడుతుందని, అల్మట్టిలో నీళ్లు నిలుపుకునే అవకాశం తక్కువ అని అన్నారు. ప్రాజెక్టుపై ఇప్పటివరకు రూ.32 వేల కోట్ల వ్యయం జరిగిందని, 90 శాతం పనులు పూర్తయ్యాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా అంగీకరించారని గుర్తు చేశారు. జరిగిన పనులకు అభినందనలు చెప్పే ముందు, మిగిలిన వాటిని పూర్తిచేసి ప్రజలకు ఫలితాలు అందించాలంటూ డిమాండ్ చేశారు. సాగునీళ్లు ఇవ్వడం లేదు, పంటలు కొనడం లేదు. రైతులకు బోనస్ ఇవ్వలేదు. రుణమాఫీ సగం కూడా కాలేదని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రూ.లక్షా 70 వేల కోట్ల అప్పులు చేసిన ఈ ప్రభుత్వం ఇప్పుడు అప్పుల గురించి మాట్లాడడం ఆక్షేపణీయమైనదని నిరంజన్ రెడ్డి వ్యాఖ్యానించారు. మూసీ ప్రాజెక్టు, హైడ్రా వంటి మంచి అవకాశాలను ధ్వంసం చేశారు. అన్ని రంగాల్లో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల ప్రజలు శిక్ష అనుభవిస్తున్నారు అని ఆయన విమర్శలు గుప్పించారు.

# దోస్త్ ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదల

## -నేటినుంచి 21వరకు దరఖాస్తులు

హైదరాబాద్,మే2

: తెలంగాణలోని డిగ్రీ కళాశాలల్లో చేరాలనుకునే విద్యార్థులకు దోస్త్ నోటిఫికేషన్ విడుదలయ్యింది. ఉన్నత విద్యా మండలి చైర్మన్ బాల కృష్ణ రెడ్డి , కళాశాల విద్యా శాఖ కమిషనర్ శ్రీ దేవసేన సంయుక్తంగా డిగ్రీ ఆన్‌లైన్ అడ్మిషన్స్ దోస్త్ 2025-26 నోటిఫికేషన్‌ను విడుదల చేశారు. దీంతో రాష్ట్రంలోని లక్షలాది మంది విద్యార్థులకు ఉన్నత విద్యను అభ్యసించేందుకు మార్గం సుగమం కానుంది. ఈ సందర్భంగా చైర్మన్ బాల కృష్ణ రెడ్డి మాట్లాడుతూ, ఈసారి మూడు విడతల్లో అడ్మిషన్లు జరుగుతాయని తెలిపారు. మొదటి దశ అడ్మిషన్ల కోసం ఈ నెల 3వ తేదీ నుండి 21వ తేదీ వరకు దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందని వెల్లడించారు. ఆ తర్వాత, ఈ నెల 10వ తేదీ నుండి 22వ తేదీ వరకు వెబ్ ఆప్షన్లు అందుబాటులో ఉంటాయి. విద్యార్థులు తమకు నచ్చిన కళాశాలలు, కోర్సులను ఈ సమయంలో ఎంచుకోవచ్చు. మొదటి దశ సీట్ల కేటాయింపు మే 29న జరుగుతుంది. ఇక, మొదటి సెమిస్టర్ తరగతులు జూన్ 30వ తేదీ నుండి ప్రారంభం కానున్నాయి. రాష్ట్రంలో మొత్తం 1057 డిగ్రీ కళాశాలలు ఉండగా, వీటిలో 987 కళాశాలలు దోస్త్ పరిధిలోకి వస్తాయి. మిగిలిన 70 కళాశాలలు ఈ పక్రియలో పాల్గొనవు. ఈసారి ప్రవేశాల పక్రియలో బకెట్ సిస్టమ్ ఉంటు-ందని చైర్మన్ తెలిపారు. అంతేకాకుండా, ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన ఉత్తర్వుల ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయబడతాయి. రాష్ట్రంలోని డిగ్రీ కళాశాలల్లో మొత్తం 4,67,456 సీట్లు అందుబాటులో ఉన్నాయని అధికారులు వెల్లడించారు.

# వివాహేతర బంధంతో భర్త హత్య

**కేసును ఛేదించిన తెనాలి పోలీసులు**

గుంటూరు,మే2(

: వివాహేతర సంబంధాలు పచ్చని సంసారాల్లో చిచ్చు పెడుతున్నాయి.. పరాయి వ్యక్తి మోజులో పడి కట్టుకున్నవారిని సైతం కాటికి పంపిస్తున్నారు.. ఈ మధ్య కాలంలో ఇలాంటి కేసులు మరీ ఎక్కువగా వెలుగుచూస్తున్నాయి.. తాజాగా, గుంటూరు జిల్లాలోనూ వివాహేతర సంబంధం పెట్టుకున్న ఓ వివాహిత ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసింది .. అయితే, మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసిన పోలీసుల విచారణలో సంచనల అంశాలు వెలుగు చూశాయి.. పోలీసులు వెల్లడించిన విషయాల్లోకి వెళ్తే.. గత నెల 26న తెనాలి రూరల్ మండలం మల్లెపాడులో పృథ్వీరాజ్ అనే వ్యక్తి దారుణంగా హత్య చేయబడ్డాడు.. అయితే, ఐదేళ్ల క్రితం వెంకటలక్ష్మితో పృథ్వీరాజ్ కు వివాహం జరిగింది.. వెంకటలక్ష్మికి మొదటి భర్త చనిపోవడంతో పృథ్వీరాజ్ తో రెండోపెళ్లి జరిపించారు. ఉపాధి కోసం బెంగుళూరు వెళ్లారు దంపతులు. అయితే, బెంగుళూరులో పల్నాడు జిల్లా బొల్లాపల్లి మండలం వెల్లటూరుకు చెందిన కోటేశ్వరరావుతో వెంకటలక్ష్మికి పరిచయం ఏర్పడింది.. అది కాస్తా వివాహేతర సంబంధానికి దారి తీసింది.. కొన్నిరోజుల తరవాత బెంగుళూరులో ఉండలేక పృథ్వీరాజ్ తెనాలి వచ్చి ఆటోనడుపుతూ జీవనం కొనసాగిస్తున్నాడు.. కొన్నాళ్లపాటు- బెంగుళూరులో కోటేశ్వరరావుతోనే ఉండిపోయింది వెంకటలక్ష్మి. మద్యంతాగి కొడుతుండడంతో తిరిగి భర్త వద్దకు వచ్చింది.. అయితే, తమ బంధానికి అడ్డుగా ఉన్న భర్తను లేపేస్తే.. తమకు అడ్డుఉండదని కోటేశ్వరరావుతో కలిసి ప్లాన్ చేసింది వెంకటలక్ష్మి.. తమ ప్లాన్‌లో భాగంగా కోటేశ్వరరావుతో ఫోన్‌లో మాట్లాడుతూ అన్నయ్య అంటూ భర్త పృథ్వీరాజ్‌కు పరిచయం చేసింది వెంకటలక్ష్మి.. అక్రమసంబంధానికి అడ్డుగా ఉన్న భర్తను హత్య చేయడానికి ప్రణాళికలు వేశారు.. తెనాలి వచ్చి మద్యం తాగుదామంటూ పృథ్వీరాజ్ ను బయటకు తీసుకెళ్లిన కోటేశ్వరరావు.. ఫుల్లుగా మద్యం తాగిన తర్వాత కత్తితో పొడిచి.. రాయితో తలపై కొట్టి హత్య చేశాడు.. మొదట హత్య కేసుగా నమోదు చేసిన పోలీసులకు ఎలాంటి ఆధారాలు లభించలేదు.. ఇదే సమయంలో.. పృథ్వీరాజ్ తండ్రి ఫిర్యాదుతో కేసు నమోదు చేశారు. కోడలిపైనే అనుమానం ఉందని తన ఫిర్యాదులో పేర్కొన్నాడు. రంగంలోకి దిగిన పోలీసులు.. సెల్ ఫోన్ డేటా ఆధారంగా నిందితులను అరెస్టు చేశారు.. విచారణ జరపగా.. ఈ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి.. భార్య అసలు హంతకురాలని తేల్చారు.

# బెట్టింగ్ యాప్‌ల మోజులో పడి ఆత్మహత్య

## -అప్పులు తీర్చే స్థోమత లేక బలవన్మరణం

విశాఖపట్టణం,మే2

):బెట్టింగ్ యాప్‌లు ప్రాణాలు తీస్తూనే ఉన్నాయి.. బెట్టింగ్ యాప్‌లలో డబ్బులు పెట్టి సంపాదిస్తామన్న ఆశతో వాటి మోజులో పడి.. ఉన్న డబ్బునంతా పోగొట్టు-కోవడమే కాదు.. అప్పులు చేసి మరి బెట్టింగ్‌లు పెట్టి.. చివరకు లక్షల్లో అప్పులు కావడం.. తీర్చే స్తోమత కూడా లేకుపోవడంతో.. ప్రాణాలు తీసుకుంటున్నారు ఎంతో మంది యువకులు.. తాజాగా, బెట్టింగ్ యాప్ లకు విశాఖపట్నంలో మరో యువకుడు బలి అయ్యాడు..ద్వారక పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్న ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాల్లోకి వెళ్తే.. స్థానికంగా లాడ్జిలో పనిచేస్తున్న పవన్ అనే యువకుడు.. బెట్టింగ్ కి బానిసగా మారిపోయాడు.. బెట్టింగ్‌తో డబ్బులు సంపాదించవచ్చు అనే ఆశతో.. ఉన్న డబ్బులు పెట్టడమే కాదు.. తన దగ్గర సొమ్ము అంతా అయిపోయిన తర్వాత.. అనేక చోట్ల అప్పులు చేసి మరీ బెట్టింగ్ వేశాడు.. అప్పులు ఇచ్చినవారి నుంచి ఒత్తిళ్లు ఓవైపు.. బెట్టింగ్‌లో డబ్బులు అన్నీ పోవడం మరోవైపు.. తీవ్రమనస్తాపానికి గురైన పవన్.. చివరకు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకి పాల్పడ్డాడు.. కేసు నమోదు చేసిన పోలీసులు.. విచారణ చేపట్టారు.. అయితే, బెట్టింగ్ లో డబ్బులు పోగొట్టు-కుని అప్పులు పాలైన యువకుడు.. మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్నట్టు-గా పోలీసులు చెబుతున్నారు.. బెట్టింగ్ యాప్స్ జోలికి పోవద్దు.. మీ జీవితాన్ని, కుటు-ంబాన్ని నాశనం చేసుకోవద్దు.. ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దు అని పోలీసులు సూచిస్తున్నారు.

# బీసీ కులగణన చారిత్రక నిర్ణయం

## -బీజేపీ షాద్ నగర్ అసెంబ్లీ ఇంచార్జ్ అందే బాబయ్య



షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (మే2): తెలంగాణలో కాంగ్రెస్ చేసిన కులగణన ఉట్టిదే అది సామాజిక న్యాయం కోసం కాదు, వర్గాల మధ్య చిచ్చు పెట్టేందుకు చేసిన డ్రామా అని అందే బాబాయ్య, వెంకటేష్ గుప్తా అన్నారు.పరుఖ్ నగర్ మండలం మొగిలిగిద్ద గ్రామంలో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్షీరాభిషేక కార్యక్రమం, దేశవ్యాప్తంగా కులగణన చేపట్టాలనే బీజేపీ ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఘనంగా మండల అధ్యక్షుడు పిట్టల సురేష్ నేతృత్వంలో నరేంద్ర మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు.ఈకార్యక్రమానికి హాజరైన షాద్‌నగర్ అసెంబ్లీ ఇంచార్జ్ అందె బాబయ్య , జిల్లా అధికార ప్రతినిధి వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ..తెలంగాణలో కాంగ్రెస్ చేసిన కులగణన ఉట్టిదే అది సామాజిక న్యాయం కోసం కాదు, వర్గాల మధ్య చిచ్చు పెట్టేందుకు చేసిన డ్రామా అని అన్నారు. కానీ దేశవ్యాప్తంగా నిజమైన కులగణన చేయడానికి మోదీ దృష్టి పెట్టారు.70 ఏళ్లుగా దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీకి అప్పట్లో అది గుర్తుకు రాలేదా ఎందుకు చేయలేకపోయారు. అప్పుడెలా మౌనంగా ఉన్నారు. అని ప్రశ్నించారు. సమాజంలో పేద, వెనుకబడిన వర్గాలకు న్యాయం చేసేందుకు కులగణన అనివార్యం. కానీ గతంలో పాలించిన కాంగ్రెస్ పార్టీ ఆత్మవంచనగా వ్యవహరించింది. దశాబ్దాలపాటు పాలనలో ఉన్నప్పటికీ, ఒకసారి కూడా కుల గణన గురించి ఆలోచించలేదు. ఇప్పుడైతే మేము చేపడితే కుట్రలు చేస్తున్నారు, అని అన్నారు. కాంగ్రెస్ నేతలకు ప్రజల కష్టాలపై శ్రద్ధ లేదు కేవలం ఓట్లు, కుటుంబ హితమే వాళ్ల అజెండా అని ఘాటు వ్యాఖ్యలు చేశారు.ప్రధాని మోదీ నాయకత్వం లో దేశం సామాజిక సమానత్వం వైపు కదులుతోంది. ఇది ప్రజల గుండెల్లో చోటు చేసుకునే నాయకత్వం. ఈ నిర్ణయం ద్వారా మన ప్రభుత్వం బలమైన సంకల్పాన్ని నిరూపించింది అని వారు పేర్కొన్నారు. ఈసారి ప్రజలు చూస్తున్నారు మోదీ నాయకత్వం ప్రజల న్యాయ పోరాటానికి ఆయుధంగా మారుతోంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో బి జే వైఎం రాష్ట్ర కార్యదర్శి అశోక్, జిల్లా కౌన్సిల్ మెంబర్ కురుమయ్య , బీజేపీ నాయకుడు ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# మన నమో మిస్సైల్‌తో పాక్ మటాష్

## -వంద పాకిస్థాన్‌లు వచ్చినా ఏమీ చేయలేవు


## -అమరావతి సభలో లోకేశ్ ఉద్వేగపూరిత ప్రసంగం

అమరావతి,మే2

: ఏపీ రాజధాని అమరావతి పునర్నిర్మాణ పనుల ప్రారంభోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఘనంగా నిర్వహించింది. పదేళ్ల క్రితం 2015 అక్టోబరు 22న అమరావతి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రధాని నరేంద్రమోడీ చేతుల మీదుగానే అమరావతి పునర్నిర్మాణం మొదలైంది. ఈ కార్యక్రమంలో మంత్రి నారాలోకేష్ మాట్లాడుతూ... పహల్గాం దాడిలో అమరులైన టూరిస్టుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. వేదిక మీద నుంచి పాకిస్థానీయులను గట్టిగా హెచ్చరించారు. ఉగ్రవాదుల దాడిలో చనిపోయిన కుటుంబాలకి దేశం మొత్తం అండగా నిలుస్తుంది. పాకిస్థాన్ గీత దాటింది. అమాయకులను చంపింది. చాలా పెద్ద తప్పు చేసింది. ఒక్క పాకిస్థాన్ కాదు.. 100 పాకిస్తాన్ లో వచ్చినా.. భారతదేశ నేలపై మొలిచిన గడ్డి కూడా పీకలేదు. 100 పాకిస్థాన్ లకు సమాధానం చెప్పే.. ఒక్క మిస్సైల్ మన దగ్గర ఉంది. ఆ మిస్సైలే నమో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అని అన్నారు. సింహం ముందు ఆటలాడకూడదు. ఆడితే ఏమవుతుందో అందరికీ తెలుసు. మన ప్రధాని మోడీ కొట్టే దెబ్బకి ప్రపంచ మ్యాప్ లోనే పాకిస్థాన్ కనుమరుగైపోతుంది. ఈరోజు పాకిస్థాన్ ఆర్మీలో పని చేసే వాళ్ళు కొంత మంది రాజీనామా చేశారు. కొంతమంది సెలవు పెట్టి పోయారు. అది మన మోడీ పవర్ అంటే.. మన ప్రధాని దెబ్బకు పాకిస్థాన్ దిమ్మ తిరగడం ఖాయమని మంత్రి నారాలోకేష్ వ్యాఖ్యానించారు. భారత్ వద్ద మోదీ అనే మిసైల్ ఉందన్నారు. అమరావతి పునఃనిర్మాణ సభలో అమరావతి నమో నమః అని రెండు సార్లు అంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించారు.నమో కొట్టే దెబ్బకు పాకిస్థాన్ దిమ్మ తిరగడం ఖాయం. భారత గడ్డపై గడ్డి మొక్క కూడా పీకలేరు. మోదీకి ఏపీ అంటే ప్రత్యేక అభిమానం. ఏపీ ప్రాజెక్టులకు ఆమోదం చెబుతూ మద్దతు ఇస్తున్నారు. 2014లో రాజధాని కూడా లేకుండానే విడిపోయాం. చంద్రబాబు ఆత్మస్థయిర్యం కోల్పోకుండా రాష్ట్రాన్ని నిలబెట్టారు. చంద్రబాబుపై కోపంతో కొందరు రాజధానిని పక్కనబెట్టారు. అమరావతికి అండగా ఆంధ్రా ప్రజలంతా నిలబడ్డారని అన్నారు. ఎన్ని నిర్బంధాలు ప్రయోగించినా అమరావతి రైతులు తగ్గేదే లే అన్నారు. గత ప్రభుత్వం దొంగకేసులు పెట్టి ఎన్ని కుట్రలు చేసినా జై అమరావతి నినాదాలను మాత్రం ఆపలేకపోయింది. ఆపేదానికి.. పీకేదానికి అమరావతి ఎవరి ఇంట్లోనో పెంచుకున్న మొక్క కాదు.. జనం గుండెల్లో దాచుకున్న ప్రజా రాజధాని. రైతులకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నా. అమరావతి అన్ స్టాపబుల్ అన్నారు.

# షాద్ నగర్ మున్సిపాలిటీ అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తా

**- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**




షాద్ నగర్ సూర్య టుడే ప్రతినిధి (మే2): మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మున్సిపల్ పరిధిలోని 22వ వార్డు భగత్ సింగ్ కాలనీలో శుక్రవారం 10 లక్షల మున్సిపల్ సాధారణ నిధులతో సిసి రోడ్డు శంకుస్థాపన కార్యక్రమానికి షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా 22వ వార్డు మున్సిపల్ మాజీ కౌన్సిలర్ నడికుడ సరిత యాదగిరి యాదవ్, ఎమ్మెల్యే గారికి షాలువ కప్పి, బొకే ఇచ్చి సాధర స్వాగతం పలికారు. స్థానిక కౌన్సిలర్ తో కలిసి ఎమ్మెల్యే కొబ్బరికాయలు కొట్టి,పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. షాద్ నగర్ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో ఇక్కడ ఏ సమస్య ఉన్న పరిష్కరించేందుకు, అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులోనే ఉంటారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో షాద్ నగర్ మున్సిపల్ కమిషనర్ సునీత, షాద్ నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, షాద్ నగర్ మున్సిపల్ మాజీ చైర్మన్ అగునూరు విశ్వం, షాద్ నగర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు కొంకల్ల చెన్నయ్య, కాంగ్రెస్ నాయకులు అగునూరి భస్వం, శ్రీశైలం గౌడ్,నడికూడా యాదగిరి యాదవ్,ఇబ్రహీం, పెద్దరాజు, అందేమోహన్, జయప్రకాష్, ముబారక్, నలమోని శ్రీధర్, అర్జున్ లక్ష్మణ్, వెంకటేష్ యాదవ్,బీరయ్య, రోమియో రమేష్, కృష్ణారెడ్డి, విజయ్, కిందిబాయి మహేందర్, శీను, మంగలి సురేష్, మంగలి శీను, మహేష్ యాదవ్, శ్రీనివాస్, వర్కల నరసింహులు, సరోజనమ్మ, మైసమ్మ, మరియు మున్సిపల్ ఏ ఈ సాయి కిరణ్, వర్క్ ఇన్స్పెక్టర్ దుర్గ ప్రసాద్, మున్సిపల్ జవాన్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు



# నరేంద్ర మోడీకి పాలాభిషేకం

## -మాజీ సర్పంచ్ రాయికంటి విజయ్ కుమార్

యాచారం సూర్య న్యూస్ ( మే 03):. కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో కులగరణపై నిర్ణయాన్ని మాజీ సర్పంచ్ విజయ కుమార్ హర్ష వ్యక్తం చేశారు. శుక్రవారం మండల పరిధిలో నంది వనపర్తి లో బిజెపి బూతు అధ్యక్షులు ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2010 సంవత్సరంలో బిజెపి వైకరిని లోక్సభలో ప్రతిపక్ష నేతగా సూక్ష్మ స్వరాజు అనుకూలంగా చెప్పారు. మాజీ రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ కి లేక లేక రాయడం జరిగిందన్నారు. 2011 జనాభా లెక్కల తమాషా ప్రకారం కులగణన చేయడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ ఓట్ల రాజకీయం కోసం కులగణన చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ బిసి రిజర్వేషన్ అనుకూలంగా నిర్ణయం తీసుకోవడానికి మోడీ అనుకూలంగా నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మక నిర్ణయమని చెప్పారు. ఈ కార్యక్రమంలో భోగి కార్ రమేష్, సామ సంతు, వంగూరి సాయి, పంబాల శివాజీ, పంతం మధుకర్, కొండపురం రాజ్ కుమార్, కొండపురం శ్రీనివాస్, మూలి వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా పీపుల్స్ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి వార్షికోత్సవం

**-పేద ప్రజలకు మరిన్ని వైద్య సేవలు**

**-యాచారం, చింతపల్లి, మర్రిగూడెం సీఐ,ఎస్ఐలకు ఘనంగా సన్మానం**

**-మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ భాస్కర్, వినోద్**



యాచారం సూర్య న్యూస్ ( మే 03):. మండల పరిధిలో మాల్ లో పీపుల్స్ మల్టీస్పెషల్టి ఆసుపత్రి నాలుగవ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం అనంతరం యాచారం సీఐ నందీశ్వర్ రెడ్డి, ఎస్సై మధు, ఎస్సై సత్యనారాయణ, చింతపల్లి ఎస్సై యాదయ్య, మర్రిగూడెం ఎస్సై కృష్ణారెడ్డి లను హాస్పిటల్ యజమాన్యం శాలువాతో ఘనంగా సన్మానించారు. తెలంగాణ రాష్ట్రంలో ఉత్తమ గ్రామపంచాయతీ మాల్ సెక్రటరీ రాజు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా అవార్డు గ్రహీత కు శాల్వాతో ఘనంగా సన్మానించారు. ఆయన సేవలను తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ గుర్తించటం అభినందించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి యజమాన్యం డాక్టర్ భాస్కర్, వినోద్ మాట్లాడుతూ. పీపుల్స్ హాస్పిటల్ ప్రారంభించినప్పటి నుండి నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్నారు. దేవరకొండ, చండూరు మర్రిగూడెం, యాచారం మండలం చుట్టుముట్టు గ్రామాల ప్రజలకు ఆసుపత్రి అందుబాటులో ఉండడం , పేద ప్రజలకు తక్కువ ధరకు వైద్య సేవలు అందించడం అందించారు. పేద ప్రజలు ఏదైనా రోగాలు, ఏదైనా రోడ్డు ప్రమాదం జరిగినప్పుడు హైదరాబాదు పేషంటును తీసుకుపోవాలంటే ఎంతో ఖర్చు అవుతుంది. కానీ ప్రజలందరికీ అతి దగ్గరగా పీపుల్స్ హాస్పిటల్ ఉండడం ద్వారా పేద ప్రజలకు మేలు జరుగుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఇప్పటికీ పేద ప్రజలకు తక్కువ ఖర్చుతో, సర్జరీ, వైద్య పరీక్షలు 24 గంటలు వైద్య సేవలు అందించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రజలందరూ



సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెన్షన్ దారులలో బెడ్ రీడెన్ కేసులు గుర్తించి పంచాయతీ సెక్రెటరీద్వారా పెన్షన్లు అందించాలి

చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మే 2

దేవుడు వరమిచ్చినా పూజారి కనికరించినట్లుగా ఉంది చింతపల్లి బెడ్ రీడెన్ పెన్షన్ దారుల పరిస్థితి.ప్రభుత్వం పేదలకు, వృద్దులకు, వికలాంగులకు, విధవ రాళ్ళకు మొదలగు వివిదకేటగిరీల్లోని పించన్ దారులుఉన్నారు. బెడ్ పై నుండి లేవలేనివారు, వికలాంగులు,చేతగానివాళ్ళు పోస్టాఫీసుకు నానాయాతనలు పడి వెళ్ళుతున్నారు. గంటల తరబడి కూర్చున్నా చేతి వేళ్ళు ఒకటికి పది పార్లు కడుకున్నా ముద్రలు పడక వారిఇబ్బందులు వర్ణనాతీతం. ఇటువంటివారికి ప్రభుత్వం మినహాయింపు ఇచ్చి స్థానిక పంచాయితీ కార్యదర్శిద్వార బెడ్ రీడెన్ల( బెడ్ పై నుండి కదల్లేని వారు) కు పెన్షన్లు ఇప్పిస్తుంటారు. కాని ఆ పంచాయతీ సెక్రటరీ ఎప్పుడు పోస్ట్ ఆఫీస్ కు వెళతాడో తెలియదు. పోస్ట్ ఆఫీస్ కు పంచాయతీ కార్యాలయానికి రెండు కిలోమీటర్లు ఉంటుంది. పోస్ట్ ఆఫీస్ కు వెళ్లాలంటే ఏ ఆటో ఎక్కినా రాను పోను 20 రూపాయల ఖర్చు అవుతుందని, అక్కడి వరకు వెళ్లినా వేలిముద్రలు పడక పెన్షన్ దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అటువంటి పరిస్థితుల్లో బెడ్ రీడెన్ పెన్షన్ దారులకు పంచాయతీ సెక్రటరీ ద్వారా పెన్షన్ ఇచ్చే వెసులుబాటు ప్రభుత్వం కల్పించింది. కానీ నేటి పంచాయతీ కార్యదర్శులు ఈ నిబంధనను పాటించడం లేదు. ఇప్పటికైనా బెడ్ రీడెన్ పెన్షన్ దారుల అవస్థలు అర్థం చేసుకొని, బెడ్ రీడెన్ కేసులు చింతపల్లి గ్రామంలో ఎన్ని ఉన్నాయో సేకరించి నెలలో ఒక రోజు పెన్షన్స్ అందిస్తే వారి బాధలు తప్పుతాయి. చేతగాని పెన్షన్ దారులు ఎవరైతే ఉన్నారో వారి బాధలను అర్థం చేసుకొని మండల అభివృద్ధి అధికారి, తహసిల్దార్ చొరవ చూపి చింతపల్లి బెడ్ రీడెన్ పెన్షన్ దారులకు మేలు చేయాలని కోరుతున్నారు.




# వైసిపి యువ నాయకుడు మృతి.

**-కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి.**




రుద్రవరం.

రుద్రవరం లోని హై స్కూల్ కాలనీకి చెందినవైసీపీ యువ నాయకుడు అవుట శ్రీనివాసులు ( 34) శనివారం మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామస్తులు వివరాల మేరకు గత కొన్ని రోజుల క్రితం తీవ్ర కడుపునొప్పి రావడంతో నంద్యాలలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారన్నారు. అక్కడ కోలుకోలేక మృతి చెందాడన్నారు. మృతునికి భార్య సుజాత ఇద్దరు కూతుర్లు ఒక కుమారుడు ఉన్నారన్నారు. శ్రీనివాసులు మృతి పట్ల వైసీపీ నాయకులు కార్యకర్తలు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

**చురుకైన నాయకున్ని కోల్పోయాం.... మాజీ ఎమ్మెల్యే గంగుల బిజింద్రారెడ్డి.**

వైసిపి లో చురుకైన నాయకుడిగా ఉంటూ పార్టీ విజయ కోసం పాటుపడే యువ నాయకుడు అవుట శ్రీనివాసులు మృతి పార్టీకి తీరనిలోటని మాజీ ఎమ్మెల్యే గంగుల బ్రీజేంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందిన శ్రీనివాసులు మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఆయన వెంట వైసీపీ నాయకులు బైరి బ్రహ్మం, దేవగుడి జాకీర్ హుస్సేన్, నెంబర్ వన్ హుస్సేన్, బండారు పెద్దన్న, వెంకటరామిరెడ్డితదితరులు ఉన్నారు



# డివైడర్ ను ఢీకొట్టి పల్టీ కొట్టిన కారు డ్రైవర్ అక్కడికక్కడే మృతి

ఆదిభట్ల, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మే 2



ఓ ఆర్ ఆర్ రోడ్డుపై బొంగులూరు గ్రామ పరిధిలో కారు డివైడర్ను ఢీ కొని పల్టీ కొట్టి ప్రమాదానికి గురైన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. ఆదిభట్ల పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కారు నెంబర్ టీఎస్ 07. యూకే .8799 గల దానిని నడుపుతున్న డ్రైవర్ దండుగుల తిరుమలేష్ తండ్రి లేట్ పాండు, వయసు: 30 సంవత్సరాలు, వృత్తి: కారు డ్రైవర్ మే 2 ఉదయం 06.00 గంటల సమయంలో ఓ ఆర్ ఆర్ రోడ్డుపై ఎగ్జిట్ 12 దగ్గరలో ఉన్న 111 కిలోమీటర్ బోర్డ్ దగ్గరకు రాగానే మృతుడు నడుపుతున్న కారును అతివేగంగా, అజాగ్రత్తగా నడిపి తన కారు ను డివైడర్ ను ఢీకొట్టడంతో కారు పల్టీలు కొట్టి డ్రైవర్ తిరుమలేష్ తలకు,శరీర భాగాలకు భాలమైన గాయాలై అక్కడిక్కడనే సంఘటన స్థలంలోనే చనిపోయినాడని పిర్యాదు అందగా ఆదిభట్ల సి ఐ రాఘవేందర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

# టిడిపి సభ్యత్వ కార్డులు పంపిణీ చేసిన మండల టిడిపి కన్వీనర్ మామిళ్ళపల్లి

కొండాపురం

కొండాపురం మండలం పార్లపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ కార్డులు పంపిణీలో పాల్గొన్న మండల కన్వీనర్ మామిళ్ళపల్లి ఓంకార్ అలాగే ఈ వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నిరుపయోగంగా ఉన్నటువంటి బోర్లను మరియు వాటి వివరాలను గతంలో ఎం పి డి ఓ ఆఫీస్ కి తెలియజేసి మరమ్మతులు చేయవలసినదిగా విన్నవించుకోవడం జరిగింది, డిపార్మెంట్ వారు స్పందించి ఆ యొక్క బోర్లను కన్వీనర్ సమక్షంలో రిపేర్ చేయడం జరిగింది, పార్లపల్లి గ్రామానికి సంబంధించిన పలు ఉపాధిహామీ పనులు పర్యవేక్షించారు.

అలాగే గ్రామానికి అవసరమైన అనేక కార్యక్రమాలు చేస్తూ పార్లపల్లి గ్రామాన్ని అభివృద్ధి పదం వైపు పరుగులు పెట్టేలా మనమందరం కృషి చేయాలని మండల కన్వీనర్ మామిళ్ళపల్లి ఓంకార్ పిలుపునిచ్చారు.



# గజ్జ యాదమ్మ మృతి బాధాకరం

చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మే 2



చింతపల్లి మండల కేంద్రానికి చెందిన గజ్జ యాదమ్మ మృతి 50 బాధాకరమని బిజెపి రాష్ట్ర నాయకులు గోపిడి అనిల్ రెడ్డి అన్నారు. బంధువుల ఇంటికి వెళ్లిన గజ్జ యాదమ్మకు గుండెపోటు రావడంతో ఆసుపత్రికి తరలించే క్రమంలో మార్గమధ్యంలోనే శ్వాస విడిచినట్టు కుటుంబ సభ్యులు తెలిపారని ఆయన అన్నారు. యాదమ్మ మృతి పట్ల వారి కుటుంబానికి సంతాపం, ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని ఆయన అన్నారు. యాదమ్మ భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పార్టీ కార్యకర్త గజ్జ అభినవ్ మాతృమూర్తి అకస్మాత్తుగా అకాల మరణం పొందడం అందరి హృదయాలను కలచివేసిందని, పార్టీ ఎల్లప్పుడు వారి కుటుంబానికి అండగా ఉంటుందని కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి చేనమోని రాములు, బిజెపి చింతపల్లి మండల అధ్యక్షుడు సముద్రాల నగేష్, శివర్ల రమేష్ యాదవ్, బొడ్డు మహేష్ గౌడ్, వెన్నం శేఖర్, కుకడపు రామకృష్ణ, కుంభం శ్రీనివాస్ రెడ్డి, కుందేళ్ళ చేన్నయ్య, పాలకూర్ల రాజు, కుందేళ్ళ శ్రీశైలం, మోర వెంకటరమణ, గుండాల అంజయ్య, అంకూరి నరసింహ్మ, వారి కుటుంబానికి సంబంధించిన బందు మిత్రులు, శ్రేయోభిలాషులు, గ్రామ ప్రజలు అంతిమయాత్రలో పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో పుడమి స్కూల్ హవాలి

**-ప్రణవి 565 ఉత్తీర్ణత -చందన 558 ఉత్తీర్ణత**

**-విద్యార్థులను సన్మానించిన పుడమి యజమాన్యం**




యాచారం -సూర్య టుడే ( మే 03):

బుధవారం విడుదలైన ఎస్ఎస్సీ ఫలితాలలోమండల కేంద్రంలోని పుడమి హైస్కూల్ అత్యున్నతమైన ఫలితాలు సాధించి తమకు తామే సాటి అని నిరూపించుకోవడం జరిగింది. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ సంజీవ్, చైర్మన్ కిరణ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు విద్యార్థులను ప్రిన్సిపల్ ఉస్మాన్, వైస్ ప్రిన్సిపల్ శోభారాణి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. 600 మార్కులగాను ప్రణవి 565 మార్కులు, చందన 558, యశిక 548, బృందావని 534 ఇతర ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులను సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు ప్రయత్నిస్తే అనుకున్న కార్యమేదైనా ప్రయత్నిస్తారని విద్యార్థులు పదవ తరగతి నుంచి ఉత్తమమైన లక్ష్యాలు ఎంచుకొని లక్షల దిశగా. కష్టపడి పని చేస్తే లక్ష్యాన్ని చేరుకోవచ్చు అని సూచించారు. ఉత్తమ మార్కులు సాధించే పాఠశాలకు తల్లిదండ్రులకు పేరు తీసుకురావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఉత్తమ మార్కులను సాధించిన విద్యార్థులను మిగతా ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో టీచర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

# మొదటి ఘట్టం పూర్తి

**-కామరాతి బీరప్ప స్వామి విగ్రహ ప్రతిష్టాపన**

**-పాల్గొన్న మాజీ జడ్పీటిసి ఎమ్మే శ్రీలత సత్యనారాయణ**



కొత్తూరు, సూర్య టుడే ( మే 2 )

శేరిగూడ భద్రాయపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ కామరాతి దేవి సమేత శ్రీ బీరప్ప స్వామి ఆలయ పునర్నిర్మాణ ప్రారంభోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం మొదటి ఘట్టం పూర్తయింది. జలధివాసం అనంతరం బీరప్ప కామరాతీదేవి విగ్రహాలతో పాటు ఉప ఆలయాలకు చెందిన మహంకాళి, బుగ్గ పోచమ్మ విగ్రహాలకు ప్రాణ ప్రతిష్ట నిర్వహించారు. అనంతరం ఆలయం ముందు ఏకశిల ధ్వజస్తంభం, గర్భాలయ గోపురాలపై శిఖర కళాశాలను ఏర్పాటు చేశారు. అనంతరం కురుమ కులస్తులు ప్రత్యేక యజ్ఞ క్రతువులో పాల్గొన్నారు. తీర్థప్రసాద వితరణ అనంతరం యజ్ఞ కార్యక్రమాల్లో పాల్గొన్న భక్తులు ఉపవాస దీక్షలు విరమించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు ఎమ్మె సత్యనారాయణ ఆధ్వర్యంలో కొనసాగిన ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి సభ్యురాలు ఎమ్మె శ్రీలత,బిఆర్ఎస్ విద్యార్థి విభాగం అధ్యక్షులు కడల శ్రీశైలం, ఎమ్మె వెంకటయ్య, ఎమ్మె అజయ్, కుమ్మరిగూడెం పాండు, ఎమ్మె బాలరాజ్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా కలశ ప్రతిష్ట మహోత్సవం





కందుకూరు,
కందుకూరు పట్టణంలోని ముదిరాజ్ పాలెంలో వేంచేసి ఉన్న శ్రీ కోదండరామస్వామి ఆలయం వద్ద విమాన శిఖర కలశం పున ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా జరిగింది. వేద పండితులచే అఖండ హెూమాలు కలిశం ప్రతిష్ట, మహా కుంభాభిషేకం సీతారాముల కళ్యాణం కన్నుల పండుగగా నిర్వహించారు. ఆధ్యాత్మిక ఉట్టిపడేలా మూడు రోజుల పాటు కార్యక్రమాలు చేపట్టారు. రామ నామ స్మరణ లతో ఆ ప్రాంతం మారుమోగింది. కార్యక్రమానికి పట్టణ నలుమూలల నుండి వేలాదిగా ప్రజలు తరలివచ్చి స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సీతారాముల కల్యాణాన్ని ప్రజలు ఆనందంగా తిలకించారు. కార్యక్రమం అనంతరం నిర్వాహకులు భారీగా అన్నదానాన్ని ఏర్పాటు చేశారు. స్థానిక నాయకులు పిడికిటి వెంకటేశ్వర్లు, ఉప్పుటూరు శ్రీనివాసరావు, వడ్లమూడి సురేష్, చిలకపాటి మధుబాబు, బెజవాడ ప్రసాద్, చుండూరి శ్రీను, చక్కా కేశవరావు, డాక్టర్ తన్నీరు మల్లికార్జున తదితరులు పాల్గొని కోదండరామస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మత్స్యకారుల సంఘం అధ్యక్షులు కొంగల నాగరాజు. మోసంగి ప్రసాద్, హరి, బాలాజీ, రాజు వెంకటేశ్వర్లు, తారక, రామరాజు, విజయ్, మధుబాబు, నరేష్ కృష్ణంరాజు, శ్యాంప్రసాద్, చిన్నారావు, వేణు, ప్రసాద్, అయ్యప్ప, రమేష్, పోతురాజు, శివ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న కందుకూరు పోలీసులు

కందుకూరు, :
ప్రస్తుతం మండుతున్న ఎండల తీవ్రతకు అనేక మంది ఇబ్బందులకు గురవుతున్నారు. అలాంటి సందర్భంలో మందుబాబుల పరిస్థితి మరింత దారుణంగా ఉంది. కందుకూరు పట్టణంలో శ్రీ పొట్టి శ్రీరాములు బొమ్మ సెంటర్ నుండి సురేష్ రెడ్డి చికెన్ షాప్ కు వెళ్లే దారి మధ్యలో గుర్తు తెలియని వ్యక్తి మద్యం సేవించి ముళ్ళ చెట్లలో పడి ఉన్న దృశ్యం చూపరులకు బాధ కలిగించింది. దాంతో దగ్గరికి వెళ్లి చూస్తే ఆ వ్యక్తి కదిలాడకపోవడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దాంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని స్పృహతప్పి పడిపోయిన ఆ వ్యక్తిపై నీళ్లు చల్లి అతనిని కాపాడారు. ఆ వ్యక్తికి ఎటువంటి గాయాలు తగలకుండా ముళ్ళ చెట్ల నుండి బయటకు తీసుకొచ్చారు. దగ్గరుండి ఆ వ్యక్తి వివరాలు అడిగి తెలుసుకొని సురక్షితంగా వెళ్ళగలడు అనుకున్న తర్వాతే అక్కడి నుంచి పోలీసులు వెళ్లడం జరిగింది. దాంతో చూపరులు ఊపిరి పీల్చుకొని పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఆ వ్యక్తిని వివరాలు అడగగా బాపట్ల అని పని కోసం కందుకూరుకు వచ్చానని చెప్పడం జరిగింది.



# పొగాకు బోర్డును పరిశీలించిన బుర్ర మధుసూదన్ యాదవ్

కందుకూరు,
కందుకూరు పొగాకు బోర్డును సందర్శించి పొగాకు రైతుల సమస్యలు గురించి అడిగి తెలుసుకొని,పొగాకు రైతులకు గిట్టుబాటు ధర గురించి కొనుగోలుదారులతో చర్చించి, కూటమి ప్రభుత్వంపై రైతుల పక్షాన గళం విప్పి రైతులకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేసి వినతి పత్రం ఇచ్చిన మాజీ శాసనసభ్యులు,కందుకూరు వైయస్ఆర్ సీపీ ఇన్చార్జి బుర్రా మధు సూదన్ యాదవ్ మరియు వైసీపీ శ్రేణులు..








## "సబ్ కోర్ట్ సివిల్ జడ్జి ని కలిసిన లోక్ అదాలత్ మెంబెర్స్

కావలి,
సీనియర్ సివిల్ జడ్జి గీత వాణిని కలిసిన మాలకొండ రెడ్డి"కావలి సబ్ కోర్టు కు సీనియర్ సివిల్ జడ్జి గా వచ్చిన లోక్ అదాలత్ చైర్మన్ ఏ. గీతా వాణిని కావలి లోక్ అదాలత్ సభ్యులు ఎం.మాలకొండ రెడ్డి మరియు లీగల్ మెంబెర్ న్యాయవాది ఐ. సాయి ప్రసాద్ కలిసి బొకేతో అభినందనలు తెలిపిరి. మాలకొండ రెడ్డి మాట్లాడుతూ కావలకి లోక్ అదాలత్ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా సత్వర న్యాయం కొరకు మెరుగైన న్యాయ సేవలు అందించాలని కోరినారు.

## కిశోరి వికాసం వేసవి సెలవుల మొదటిరోజు ప్రారంభ కార్యక్రమం.

### - కిశోర బాలికల సాధికారత మనందరి బాధ్యత ఇంచార్జ్ సిడిపిఓ కృపావరం..



వెలిగండ్ల, :
వెలిగండ్ల ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని మొగల్లూరు అంగన్వాడి కేంద్రం నందు శుక్రవారం కిశోరి బాలికలకు వేసవి సెలవుల మొదటి రోజు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ వెలిగండ్ల ప్రాజెక్టు ఇన్చార్జి అధికారిని జి. కృపావరం హాజరవడం జరిగినది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, కిశోరి బాలికలకు బాల్య వివాహాలు,వల్ల కలిగే నష్టాలు గురించి. లింగ వివ్వక్షత పట్ల చట్టాలపై అవగాహన, మరియు హెల్ప్ లైన్ నెంబర్ 1098 గురించి తెలియజేయడం జరిగింది. అలాగే వ్యక్తిగత శుభ్రత, పోషణ ఆహారం గురించి హక్కులరక్షణ, ఫోక్సో చట్టం, సాధికారిత వంటి పలు అంశాలపై కిశోరి బాలికలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ అధికారిని కృపావరంతోపాటు, సచివాలయం మహిళా సంరక్షణ అధికారి అనూష, అంగన్వాడీ టీచర్లు ఎం. పార్వతి, మరియమ్మ, పవిత్ర, ప్రాజెక్టు అటెండర్ శాంతి, పొదుపు గ్రామ సమైక్య వివోఏ నాగలక్ష్మి, ఆశా కార్యకర్త నర్మదా కుమారి, తల్లులు పాల్గొనడం జరిగినది.

## అమరావతి పునః ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ఎం ఎల్ ఏ ఇంటూరి

కందుకూరు,
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో భారత ప్రధానమంత్రి, నరేంద్ర మోదీ చేతుల మీదుగా నిర్వహించే "అమరావతి" పునః ప్రారంభోత్సవ కార్యక్రమంలో సహచర ఎమ్మెల్యేలతో కలిసి పాల్గొన్న కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు



# ఇంటర్ పరీక్షల ఫీజు చెల్లింపు గడువు 5 వరకు పొడిగింపు



కందుకూరు,
ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షల ఫీజు చెల్లించడానికి ఈ నెల 3 నుంచి 5 వ తేదీ వరకు గడువు పెంపు ఇదే చివరి అవకాశం తత్కాల్ ఫీజు ఉండదని ప్రిన్సిపాల్ నాగూర్ వలి తెలిపారు. ఇప్పటివరకు ఫీజు చెల్లించలేక పోయిన విద్యార్థుల సౌకర్యం కోసం ఇంటర్మీడియట్ బోర్డు ఈ చివరి అవకాశం కల్పించిందని, అందరు విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించి వీలైనంతవరకు 5 వ తేదీ మధ్యాహ్నంలోగా కళాశాలల్లో పరీక్ష ఫీజు చెల్లించి పరీక్షలకు హాజరు కావచ్చునని తెలియజేశారు. 5 వ తేదీ తర్వాత గడువు పెంచడం గానీ, అపరాధ రుసుముతో ఫీజు చెల్లించడానికి గానీ, తత్కాల్ ఫీజు అవకాశం కల్పించడం జరగదని ప్రిన్సిపాల్ నాగూర్ వలి తెలియజేశారు.

## కరేడు గిరిజన గురుకుల పాఠశాలలో బాలుర బాలికలకు ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం -ప్రిన్సిపాల్ ఎన్. వెంకటసుబ్బయ్య



ఉలవపాడు,
ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల బాలురు బాలికల పాఠశాల కరేడు ప్రవేశానికి దరఖాస్తుల స్వీకరణ జరగనున్నాయని ప్రిన్సిపాల్ ఎన్.వెంకట సుబ్బయ్య పేర్కొన్నారు .బుధవారం గురుకుల పాఠశాలలో ఆయన మాట్లాడుతూ మే నెల 1వ తేదీ నుంచి 20వ తేదీ వరకు 2025 -2026 విద్యాసంవత్సర ప్రవేశానికి దరఖాస్తులు చేసుకోవచ్చని తెలియజేశారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మొత్తం ఖాళీలు 192 ఉన్నాయని, అందులో 3వత రగతికి 40 సీట్లు ఉండగా ఎస్ టి -32 , ఎస్ సి - 05, బి సి -02, ఓ సి -01 ఈ కేటగిరీలలో ఖాళీలు ఉన్నట్లు తెలియజేశారు . మిగిలిన 152 సీట్లుల లో 4వ తరగతికి ఎస్ టి -38 సీట్లు, 5వ తరగతికి ఎస్ టి -33 సీట్లు, 6వ తరగతికి ఎస్ టి -32 సీట్లు, 7వ తరగతికి ఎస్ టి -13 సీట్లు, 8వ తరగతికి ఎస్ టి -17 సీట్లు, 9వ తరగతికి ఎస్ టి - 19 సీట్లు ఖాళీలు ఉన్నట్లు తెలియజేశారు. ఈ గురుకుల పాఠశాలలో చేరాలనుకున్న వారు ఆదాయం సంవత్సరానికి లక్ష రూపాయలకు మించరాదని,4వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ఉన్న ఖాళీల్లో అర్హత కలిగిన ఎస్టీ విద్యార్థులు మాత్రమే దరఖాస్తులను పంపవలెనని తెలియజేశారు. మరిన్ని వివరాలకు కరేడు గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల బృందాన్ని సంప్రదించాలని తెలిపారు.


## కిషోరి వికాసం గురించి వేసవి సెలవుల్లో కిషోరి బాలికలకు అవగాహన కార్యక్రమం.



ఉలవపాడు, మే '-02
ఉలవపాడు మండలం కరేడు సెక్టార్లలో కిషోరి బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కిశోరి బాలికలకు బాల్య వివాహాలు వల్ల కలిగే నష్టాలు గురించి. లింగ వివ్వక్షత పట్ల అవగాహన, చట్టాలను గురించి, హెల్ప్ లైన్ నెంబర్ గురించి తెలియజేయండి జరిగింది.ఈ దశలో వ్యక్తిగత శుభ్రత, పోషణ ఆహారం గురించి తెలియజేయడం జరిగింది. మరియు కౌమార బాలబాలికల న్యాయకత్వం హక్కుల , రక్షణ, ఫోక్సో చట్టం, సాధికారిత వంటి. పలు అంశాలపై కిషోర్ బాల బాలికలకు అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమమునకు సెక్టార్ సూపర్వైజర్ అంజమ్మ,లక్ష్మీ ప్రియ. సచివాలయం సిబ్బంది. పద్మ, స్వాతి, సావిత్రి. మరియు కరేడు సెక్టర్ సూపర్వైజర్ ఎం. నాగలక్ష్మి,. ఆశా వర్కర్స్, మరియు సచివాలయం సిబ్బంది, అంగన్వాడి వర్కర్స్ పాల్గొన్నారు. కొల్లూరుపాడు ౧-1(ఉలవపాడు ). ఇందిరా నగర్ కాలనీ (కరేడు

# ఆంధ్ర రాష్ట్ర ప్రజల కళల రాజధాని త్వరలో సాకారం

**మాకు అమరావతి అనే గొప్ప రాజధాని ఉందని ప్రతి ఆంధ్రుడు గర్వంగా తలెత్తుకునేలా నిర్మించబోతున్న విజనరీ లీడర్ చంద్రబాబు నాయుడు : ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు**



కందుకూరు, :
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల కలల కన్న రాజధాని అమరావతి త్వరలో అన్ని హంగులతో సాకారం కానుండటం ,ఎంతో శుభ పరిమాణం అని, రేపటి తరాల భవిష్యత్తు కోసం అద్భుతమైన, అద్వితీయమైన రాజధానిని అందించాలనే దృఢనిశ్చయంతో కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పనిచేస్తున్నారని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం సాయంత్రం అమరావతిలో అమరావతి రాజధాని పునః ప్రారంభ కార్యక్రమం లో దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీజీ పాల్గొనడం ఆనందదాయకమన్నారు. గత ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి మూడు రాజధానుల పేరుతో అమరావతిని సర్వనాశనం చేశారని దేశంలోనే రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను చిత్రీకరించారని కానీ ఇప్పుడు ఆంధ్ర రాష్ట్ర ప్రజలు మాకు అమరావతి అనే గొప్ప రాజధాని ఉందని ప్రతి ఆంధ్రుడు గర్వంగా తలెత్తుకునేలా నిర్మించబోతున్న విజనరీ లీడర్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడని తెలిపారు.. ఈ సందర్భంగా అమరావతి సభ ప్రాంగణం వద్ద ఎమ్మెల్యే ఇంటూరి మీడియాతో మాట్లాడుతూ రాజధాని నిర్మాణానికి ఎన్డీఏ ప్రభుత్వంలోని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అన్ని విధాల సహకరిస్తారన్నారు. రాజధాని లేని రాష్ట్రం నుండి ఒక అమోఘమైన రాజధాని కలిగిన రాష్ట్రంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనలో అమరావతి రూపుదిద్దుకుంటుందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు తెలియజేశారు.

# కనిగిరిలో బీభత్సంగా గాలి వాన

**పిడుగుపాటుకు 20 మేకల మృతిబి నష్టపరిహారం చెల్లించి బాధిత కుటుంబాన్ని ఆదుకోండి.. సిపిఎం జిల్లా నాయకులు పీవీ. శేషయ్య**

కనిగిరి రూరల్,
శుక్రవారం మే రెండవ తేదీ ఉదయం 6:15 నుండి 7:00 గంటల మధ్య ఉరుములు, మెరుపులతో కూడిన భారీవర్షం కనిగిరి ప్రాంతంలో కురిసింది. ఈ సందర్భంగా కనిగిరి మండలం పోలవరం పంచాయతీ నిమ్మమహేశ్వర పురానికి చెందిన దళిత కుటుంబీకురాలు నూకతోటి శివపార్వతి భర్త లక్ష్మయ్యకు చెందిన మేకల దొడ్డిలోని 20 మేకలు పిడుగుపాటుకు గురై మృతి చెందాయి. సమాచారం తెలిసిన వెంటనే సిపిఎం జిల్లా నాయకులు పీవీ శేషయ్య బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. చనిపోయిన మేకల విలువ ఐదు లక్షల వరకు ఉంటుంది. ప్రతి మేక అమడ పిల్లలను ఈనడం ద్వారా కుటుంబానికి ఆర్థికంగా మంచి చేయూతగా తోడ్పడిందని ,ఈ రోజు పిడుగుపాటుకు మొత్తం 20 మేకలు చనిపోవడంతో తమకు బ్రతుకు దెరువు లేకుండా పోయిందని, అప్పుల పాలయ్యామని ఆవేదన చెందారు. తక్షణం చనిపోయిన మేకకు 25000 రూపాయలు వంతున 50% సబ్సిడీతో 5 లక్షలు రుణం అందించి బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని, ప్రభుత్వ ఉన్నతాధికారులను సిపిఎం జిల్లా నాయకులు పివి శేషయ్య కోరారు. ఈ కార్యక్రమంలో శాలివాహన సంఘం నాయకులు ఆలమూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు



# హాస్పిటల్ కార్మికులకు రక్షణ కల్పించండి

## -మహిళా,వికలాంగుడు అని చూడకుండా దాడులు చేస్తారా

(సంగారెడ్డి
ప్రభుత్వ హాస్పిటల్ లో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డ్, పేషెంట్ కేర్, శాటిషన్ లో పనిచేస్తున్న పొట్ట చేత పట్టుకొని ప్రజలకు సేవలందిస్తున్న కాంట్రాక్ట్ కార్మికులుగా మహిళా, వికలాంగుడు అని చూడకుండా దాడి చేసిన వారి పైన చర్య తీసుకోవాలని శుక్రవారం సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ దగ్గర ధర్నా నిర్వహించి అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్, అనిల్ కుమార్ ను వినతిపత్రం అందజేశారు ఈ సందర్భంగా మెడికల్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం యాదగిరి మాట్లాడుతూలి జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులుగా పనిచేస్తున్నారు పేషంట్ కేర్, సెక్యూరిటీ గార్డ్, శానిటేషన్ అనేక సంవత్సరాల నుండి పొట్ట చేతిలో పట్టుకొని ప్రజల ఆరోగ్యాలను బాగు చేస్తున్న కార్మికులపై దురుసుగా ప్రవర్తించి దాడి చేయడం చాలా దారుణం అని అన్నారు డ్యూటీ చేస్తున్న మహిళ కార్మికులపై అక్కడికి వచ్చిన ఒక వ్యక్తి దురుసుగా ప్రవర్తించి మహిళ పై దాడి చేయడం చాలా దారుణం వికలాంగులు అని చూడకుండా దాడి చేయడం ఏంటని అన్నారు దాడి చేసిన వారి పైన క్రిమిన కేసు నమోదు చేయాలని ఆయన ప్రభుత్వానికి డిమాండ్ చేశారు పనిచేసిన కార్మికులకి రక్షణ లేకపోతే మేము ఎవరి కోసం పని చేయాలి ఉదయం లేచి ప్రజల ఆరోగ్యాలను చూసుకుంటూ సేవ చేస్తున్న కార్మికులపై దాడి చేయడం చాలా దారుణమని అన్నారు వెంటనే ప్రభుత్వం స్పందించి మహిళా, వికలాంగుడు అని చూడకుండా దాడి చేసిన వారి పైన చర్య



తీసుకోవాలని ఆయన అన్నారు లేకపోతే విధులు బహిష్కరిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు శోభా,రమాదేవి,శారద రమేష్, శ్రీనివాస్, మల్లమ్మ యాదగిరి,రమేష్ పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక నిబంధనలకు విరుద్ధం

## ..టిఎస్ఎస్ సిసిడిసి ఎస్సి కార్పొరేషన్ మాజీ చేర్మెన్ వై.నరోత్తం

(జహీరాబాద్
ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక నిబంధనలకు విరుద్ధంగా జరిగినట్లు టిఎస్ఎస్ సిసిడిసి ఎస్సి కార్పొరేషన్ మాజీ చేర్మెన్ వై.నరోత్తం అన్నారు. శు క్రవారం అయన మాట్లాడుతూ
ఇందిరమ్మ ఇండ్లు నియోజకవర్గానికి సుమారు 3500 వరకు మంజూరి అయినవి ఈ ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇంతకు ముందు ప్రభుత్వం నుండి లబ్దిపొందిన వారు కాకుండా, ఇల్లు లేని వారికి,స్వంత ప్లాటు ఉండి ఇల్లు కట్టే స్థోమత లేని వారికి,దివ్యా%శీ%గులకు,ఒంటరి మహిళలకు,వితంతువులకు,అనాదలకు,పాకిపని వారికి,మొదటి ప్రాధాన్యత ఇచ్చి గ్రామ సభల ద్వారా ఎంపిక చేయాల్సి ఉంది కానీ ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక జరిగిన తీరును పరిశీలిస్తే నిబంధనలకు విరుద్ధంగా జరిగింది అన్నారు. ఇండ్లు ఉన్న వారికి,ఇంతకు ముందు లబ్దిపొందిన వారికి కేటాయించినట్లు తెలుస్తున్నది అని తెలిపారు. ఈ ఇండ్లకు ప్రభుత్వం ఇచ్చేది కేవలం 5 లక్షలు మాత్రమే దానికి అధికారులు వారు ఇచ్చిన ప్లాను ప్రకారం కట్టాలని నిర్బంధం చేస్తున్నారు వారు ఇచ్చిన ప్లాను ప్రకారం కట్టితే 2రేట్లు అధిక వ్యయం అయ్యే అవకాశం ఉంది మిగతా డబ్బులు వారు ఎక్కడి నుండి తేవాలి వారు ముందే బీదవారు ఇల్లు కట్టలేని పస్థితిలో ఉన్నప్పుడు ఈ అధిక వ్యయం ఎక్కడినుండి తేవాలి అదనపు భారం కొరకు తప్పని సరి అప్పులు చేయాల్సిన పరిస్థితి అంటే ఇండ్లు పొందిన వారు అప్పుల పాలు కావల్సిందేన కాబట్టి ప్రభుత్వం,అధికారులు కేవలం నాయకులు చెప్పిన వారికి కాకుండా నిబంధనల ప్రకారం అర్హులైన



వారికి మాత్రమే కేటాయించాలని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే డబ్బులకు సరిపడే విధంగా ఇంటి ప్లాన్ కుదించాలని,ఆపై ఇల్లు కట్టు కుంటే లబ్ధిదారుల ఇష్టానికి వదలాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు .నర్సింలు,యస్.గోపాల్,పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నిధులతో సిసి రోడ్డు పనులు ప్రారంభం



(జహీరాబాద్ ాె
శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు ఆదేశాల మేరకు గ్రామస్థుల కోరిక మేరకు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ ఇప్పేపల్లి పి ఎ సీ ఎస్ చైర్మన్ మచ్చేందర్ ,మరియు మండల గ్రామ బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తో కలిసి మాల్చాల్మా గ్రామంలో ఎమ్మెల్యే నిధులతో మంజూరైన సిసి రోడ్డు పనులను ప్రారంభించారు .ఈ సంధర్బంగా గ్రామ నాయకులు,ప్రజలు ఎమ్మెల్యే మాణిక్ రావు కు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ లకు ధన్యవాదాలు తెలిపారు..ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు ఆనందం మాజీ ఎంపీటీసీ లు ఇస్మాయిల్,మోయిన్,రాములు, ప్రేమ్ సింగ్, మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు వహీద్ అలీ, అధ్యక్షులు ,మండల బిసి సెల్ అధ్యక్షులు అమిత్ కుమార్ ,మండల యూత్ అధ్యక్షులు గోవర్ధన్ రెడ్డి మాజీ సర్పంచులు చిన్నారెడ్డి,నాయకులు గోరెప్ప ,భీమ్ రావ్, దత్తు రెడ్డి, మోహన్ రాథోడ్, శ్రీకాంత్, పిజి శంకర్,యేసు, శ్రీనివాస్, పాపన్న కయ్యుమ్, నసీర్ గ్రామ పంచాయతీ సెక్రటరీ తదితరులు పాల్గొన్నారు.

# వడదెబ్బ నివారణపై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు

## -జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు

(సంగారెడ్డి
వేసవి తీవ్రతను దృష్టిలో పెట్టుకుని వడదెబ్బ బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలను అప్రమత్తం చేసేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. మండు టెండల వల్ల జిల్లాలో ఎక్కడ కూడా ప్రాణ నష్టం వంటి సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రజల్లో అవగాహనను పెంపొందించాలని అన్నారు.వైద్యారోగ్య శాఖతో పాటు, ఇతర శాఖల జిల్లా అధికారులు వడదెబ్బ నివారణపై వారివారి శాఖల ప్రణాళికకు అనుగుణంగా వేసవి తీవ్రత సమయంలో చేయవలసినవి, చేయకూడని వాటి గురించి క్షేత్రస్థాయిలో ప్రతి నివాస ప్రాంతంలో ప్రజలకు తెలియజేసేలా చర్యలు తీసుకోవాలని, తప్పనిసరిగా ప్రజలు జాగ్రత్తలు పాటించేలా విస్తృత అవగాహన కల్పించాలని అన్నారు.వాతావరణ మార్పుల ప్రభావం వల్ల సాధారాణానికి మించి ఉష్ణోగ్రతలు నమోదవుతూ, తీవ్రమైన వేడిమితో కూడిన ఎండలు ఉన్నందున ప్రజలు తప్పనిసరిగా తగిన జాగ్రత్తలు పాటించాలని ఈ సందర్భంగా కలెక్టర్ హితవు పలికారు. మధ్యాహ్నం సమయంలో వీలైనంతవరకు ఇంట్లోనే ఉండాలని, ఒకవేళ బయటకు వెళ్లాల్సి వచ్చినా తలకు టోపీ ధరించడం, తువ్వాలు చుట్టుకోవడం వంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఎండ వేడిమి సమయాలలో సాధ్యమైనంత వరకు ప్రయాణాలు పెట్టుకోకూడదని, చల్లదనాన్ని అందించే నీడ ప్రదేశాలలో ఉండాలని అన్నారు. సాధారణ సమయాలకంటే వేసవిలో ఎక్కువ మోతాదులో ద్రవ పదార్థాలు తీసుకోవాలని, తేలికపాటి కాటన్ వస్త్రాలను ధరించడం వంటివి చేయాలని, త్వరగా వడదెబ్బకు లోనయ్యే స్వభావం కలిగిన వారు విధిగా జాగ్రత్తలు పాటించాలని కలెక్టర్ సూచించారు.వృద్ధులు, చిన్నారుల విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఆయా కార్యాలయాలు, వ్యాపార, వాణిజ్య సంస్థలు, సముదాయాలలో పనిచేసే ఉద్యోగులు, కార్మికులు వేసవి తీవ్రత వల్ల వడదెబ్బకు లోను కాకుండా తగిన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ హితవు పలికారు. ఈ మేరకు ఉపాధి హామీ కార్మికులు ఉదయం వేళలోనే పనులు చేసేలా, పని ప్రదేశాలలో తప్పనిసరిగా నీడనిచ్చేలా షామియానాలు, తాగునీటి వసతి అందుబాటులో ఉండే విధంగా జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకుందని ఈ సందర్భంగా కలెక్టర్ స్పష్టం చేశారు. అన్ని ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య



కేంద్రాలు, సీ.హెచ్.సీలలో వైద్యాధికారులు, సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉంటూ, వడదెబ్బ నివారణ ఔషధాలు సరిపడా అందుబాటులో ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు.
ప్రజలు ఎవరైనా వడదెబ్బకు గురైతే, వెంటనే వారిని సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్తే, తక్షణ చికిత్స చేయడం జరుగుతుందని కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు

# ఎంగేజ్మెంట్ కార్యక్రమం లో పాల్గొన్న బాపు మల్ శెట్టి

(నారాయణ ఖేడ
నారాయణఖేడ్ డివిజన్ కంగ్టి మండలం రాజారాం తాండకు చెందిన రామ్ కిషన్ కూతురు. కరస్ గుత్తి గంగారం తండా చెందిన తాజా మాజీ సర్పంచ్ సురేష్ నాయక్ కుమారుడి ఎంగేజ్మెంట్ కార్యక్రమం లో తెలంగాణ రాష్ట్ర గొర్రెల మేకల



పెంపకం దార్ల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బాపు మల్ శెట్టి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. వారితోపాటు గోవింద్ యాదవ్. నెహ్రూ నాయక్. రామ్ కిషన్ నాయక్. గంగారెడ్డి. రూప్ సింగ్. డాక్టర్ పరశురాం. సురేష్ నాయక్. గణపతి. పండరి రెడ్డి. విట్టల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# బీరప్ప జాతర పోస్టర్ విడుదల చేసిన మాజీ మంత్రి

(జహీరాబాద్
న్యాల్కల్ మండల్ రత్నాపూర్ గ్రామంలో మే 8 నుండి 12 వరకు జరిగే బీరప్ప జాతర మహోత్సవం పోస్టర్ ను మాజీ మంత్రివర్యులు, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ఆవిష్కరించారు. ఐదు రోజులపాటు జరిగే ఈ జాతర ఉత్సవాలకు వివిధ



ఆశ్రమాల పీఠాధిపతులు, రాజకీయ ప్రముఖులు పాల్గొంటున్నారని జాతర ఉత్సవ నిర్వాహకులు తెలిపారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జహిరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావు, డీసీఎంఎస్ చైర్మన్ ఎం శివ కుమార్, నాల్కల్ మండల్ బిఆర్ఎస్ అధ్యక్షులు రవీందర్, రత్నాపూర్ మాజీ సర్పంచ్ రవికుమార్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఓటమి గెలుపుకు నాంది

,జోగిపేట
క్రికెట్ పోటీలు శుక్రవారం జోగిపేట పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో ప్రారంభమయ్యాయి. పోటీలను తాజా మాజీ కౌన్సలర్ కె.నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలుపు ఓటములు సహజం. ఓటమి చెందిన వారు నిరుత్సాహం చెందవద్దన్నారు.



ఓటమి గెలుపు నాంది కావాలన్నారు. స్నేహపూర్వక వాతావరణంలో పాల్గొనాలన్నారు. ఉన్నత స్థానాలు ఎదుగాలని క్రీడాకారులకు సూచించారు. పోటీలలో గెలుపొందిన జట్టుకు మొదటి బహుమతిగా రూ.30వేలు నగదు బహుమతి, ద్వితీయ స్థానం సాధించిన జట్టుకు రూ.20వేలు అందజేయనున్నట్లు పోటీల నిర్వహకులు సాయిదిలిప్, అఖిల్లు తెలిపారు. ఇందులో యునైటెడ్ లెవెన్ జట్టు, పవర్ హిట్టర్, జోగిపేట కర్రూలర్స్, వైల్డ్ టైగర్స్, సీఎస్కె, కెకెఆర్ ఆరు జట్లు పోటీ పడుతున్నాయి. ప్రతి జట్టు పది ఓవర్లు ఆడాల్సి ఉంటుందన్నారు.

# హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి

## -వడిత్యా బాబు ను అభినందించిన డిఎస్పీ

(నారాయణ ఖేడ్
నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ పోలీస్ స్టేషన్ లో కానిస్టేబుల్ విధులు నిర్వహిస్తున్న వడిత్యా బాబు ఇటీవలే హెడ్ కానిస్టేబుల్ గా పదోన్నతి లభించడంతో శు క్రవారం నారాయణఖేడ్ డీఎస్పీ కార్యాలయంలో ఖేడ్ డీఎస్పీ ను మర్యాదపూర్వకంగా కలిశారు.అనంతరం ఖేడ్ డీఎస్పీ వెంకట్ రెడ్డి హెడ్ కానిస్టేబుల్ వదిత్యా బాబు ను అభినందించి శుభాకాంక్షలు



తెలిపారు.అనంతరం డీఎస్పీ మాట్లాడుతూ... పెరిగిన బాధ్యతను క్రమశిణాయతంగా నిర్వహిస్తూ ప్రజలలో పోలీస్ శాఖ పట్ల నమ్మకాన్ని గౌరవాన్ని పెంచే విధంగా విధులు నిర్వహించాలని సూచించారు.

# మొబైల్స్ ను రికవరీ చేసి బాధితులకు అందజేత చేసిన పోలీసులు



(జహీరాబాద్ ాె
వివిధ ప్రాంతాలలో పోగొట్టుకున్న, దాదాపు 80 వేల విలువగల 5 సెల్ ఫోన్లను లను సెల్ ఫోన్ రికవరీ చేసి బాధితులకు అందచేసిన జహీరాబాద్ రూరల్ పోలీసులు, ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ మొబైల్ పోయిన వెంటనే ధైర్యని కోల్పోకుండా సీఈఐఆర్ పోర్టల్ లో నమోదు చేసుకోవాలి అని అన్నారు. ఎవరైనా ఫోన్ పోగొట్టుకుంటే, లేదా గుర్తుతెలియని వ్యక్తులు దొంగతనంగా ఎత్తుకొని పోయిన వారు వెంటనే కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన (సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్ పోర్టల్) పూర్తి వివరాలు నమోదు చేసి పోగొట్టుకున్న ఫోన్ ను నేరుగా బ్లాక్ చేయవచ్చని, ఒక వేల పోగొట్టుకున్న వ్యక్తులకు కంప్యూటర్ పరిజ్ఞానం లేనియెడల ప్రతి పోలీస్ స్టేషన్ లో ఒక పోలీసు అధికారిని ఈ సీఈఐఆర్ పెట్రోల్ కి భాద్యతాధికారి గా నియమించడం జరిగినది అని, అతనిని పోలీసు స్టేషన్ కు వెళ్లి సంప్రదించిన అతను సి ఈ ఆర్ ఐ పెట్రోల్లో నిక్షిప్తం చేస్తాడు తద్వారా కోల్పోయిన ఫోన్ను తిరిగి పొందే అవకాశం ఎక్కువగా ఉంటుందని తెలిపారు. ఈ పోర్టల్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని మరియు ఎవరన్నా సెకండ్ హ్యాండ్ ఫోన్స్ అమ్మితే కొనవద్దని సూచించారు

# ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో సమస్యల సాధనకై. ఈనెల ఐదో తేదీన తాలూకా కేంద్రాల వద్ద జరిగే నిరసన జయప్రదం చేయండి....

రేపల్లె . ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ బాపట్లజిల్లాశాఖ ఆధ్వర్యంలో
పాఠశాలల విధ్వంస విధానాలకు వ్యతిరేకంగా,రాష్ట్ర మంతటా ఏకరీతి పదోన్నతుల సీనియారిటీ జాబితాల తయారీ కోసం,అన్ని పాఠశాలలో మాతృభాషలో విద్యాబోధన అమలుచేయాలని, సిపిఎస్ జిపిఎస్ రద్దు 2003 డీఎస్సీ.వారికి ఓ పి ఎస్ అమలు చేయాలని,12వ, పి ఆర్ సి.కమీషన్ ఏర్పాటు చేసి ఐ ఆర్..ప్రకటన విడుదల చేయాలని, పెండింగ్ లో ఉన్న 3%ణ%. ఏ..లను విడుదల చేయాలని, 11వ పి ఆర్ సి. బకాయిలు మరియు ఇతర ఆర్థిక బకాయిలు విడుదల చేయాలని తదితరడిమాండ్ల సాధన కొరకు ఏపిటిఎఫ్ఉద్యమకార్యాచరణ చేపట్టిన సందర్భంగా మే 5 న పాతతాలూకా కేంద్రాలలో నిరసన మే-9న జిల్లా కేంద్రాలలో ధర్నా
మే-14న రాష్ట్ర స్థాయి ధర్నా-విజయవాడలో తలపెట్టిన నేపథ్యంలో ప్రస్తుతం మే 5న రేపల్లె తాలూకా కేంద్రంలో జరుగనున్న నిరసన ప్రదర్శనకు ఉపాధ్యాయ మిత్రులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయవలసినదిగా ఏపిటియఫ్ రేపల్లె జోన్ కన్వీనర్ పి.డి.సోషలిజం పిలుపునిచ్చారు. ఈ.సమావేశంలో దోవా రవి, తేలప్రోలు
శ్రీనివాసరావు,యం వి వి సత్యనారాయణ,వై చెన్నకేశవులు,సి.శ్రీనివాస్,కె.వెంకట రత్నం,యం రాంబాబు,పి శేషుబాబు,ఏ.శ్రావణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# టైలరింగ్ శిక్షణను సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందండి:

**జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా**

బ్యూరో: మే 2
బీసీ కార్పొరేషన్ ద్వారా నిర్వహిస్తున్న టైలరింగ్ శిక్షణలను సద్వినియోగపరచుకొని ఉపాధి పొందాలని జిల్లా కలెక్టర్ జి రాజకుమారి అన్నారు. శుక్రవారం జిల్లాలోని బీసీ కార్పొరేషన్ పరిధిలో నిర్వహించిన టైలరింగ్ శిక్షణ కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు.జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి శిక్షణా కేంద్రంలో శిక్షణ పొందుతున్న మహిళలతో మాట్లాడుతూ ప్రాథమిక టైలరింగ్ శిక్షణ పొందుతున్న మహిళలందరూ చక్కగా సద్వినియోగం చేసుకొని ఉపాధి పొందాలన్నారు. మహిళా సాధికారత కింద ప్రాథమిక టైలరింగ్ శిక్షణపై శిక్షణ ఇచ్చేందుకు బీసీ, ఈబీసీ, కమ్మ, రెడ్డి, ఆర్య వైశ్య, బ్రాహ్మణ, క్షత్రియ మరియు కాపు (బలిజ) మహిళలకు శిక్షణ ఇస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 500 మంది లబ్ధిదారులకు శిక్షణ పూర్తి అయిన తర్వాత ప్రతి అభ్యర్థికి ఒక దర్జీ మోడల్ కుట్టుమిషన్ పంపిణీ చేస్తామన్నారు. జిల్లాలో 3441 మందికి శిక్షణ శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం లక్ష్యాన్ని నిర్దేశించిందన్నారు.
,ఈ నేపథ్యంలో 11,105 మంది బిసిలు, 96మంది కమ్మ, 691 మంది రెడ్డి , 871మంది కాపు (బలిజ), 344 మంది ఈబిసీలు , 308 మంది ఆర్య వైశ్య, 34 మంది బ్రాహ్మణ, ఒకరు క్షత్రియ కులాలకు చెందిన వారు టైలరింగ్ శిక్షణ కొరకు ధరఖాస్తు చేసుకున్నారన్నారు. ఇప్పటి వరకు జిల్లాలో 25 టైలరింగ్ శిక్షణ సెంటర్ లు ప్రారంభమయ్యాయని కలెక్టర్ తెలిపారు. అన్ని కేంద్రాలలో మొత్తం 2827 మంది మహిళలు టైలరింగ్ శిక్షణ తరగతులకు హాజరవుతున్నారన్నారు. ఇందులో 2381మంది బిసిలు, 5మంది కమ్మ,




104 మంది రెడ్డి, 150 మంది కాపు (బలిజ), 122 మంది ఈబిసీలు, 58 మంది ఆర్య వైశ్య,6మందిబ్రాహ్మణ, ఒకరు క్ష్యత్రియ కులాల వారు ఉన్నట్లు కలెక్టర్ తెలిపారు. శిక్షణ పొందిన మహిళలందరూ స్వయం ఉపాధితో జీవన ప్రమాణాలు పెంపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు

# రేపల్లె మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి నూతన కమిటీ ఎన్నిక......

రేపల్లె .. .
రేపల్లె మున్సిపల్ వర్కర్స్ యూనియన్ (ఎఐటియుసి) 17 మందితో కూడిన నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎఐటియుసి రేపల్లె ఏరియా గౌరవ అధ్యక్షులు గొట్టుముక్కల బాలాజీ తెలిపారు. స్థానిక ఏఐటియుసి కార్యాలయంలో శుక్రవారం బి. కుసుమ కుమారి అధ్రక్షతన జరిగిన యూనియన్ సమావేశంలో నూతన కమిటీ ఎన్నికైనట్లు ఆయన చెప్పారు. నూతన కమిటీ అధ్యక్షురాలుగా బి. కుసుమ కుమారి, ప్రధాన కార్యదర్శిగా పి. నాగాంజనేయులు, ఉపాధ్యక్షులుగా బేతపూడి కోటేశ్వరమ్మ, తుపాకుల శ్యామల, కార్యదర్శిగా పడమట అనురాధ, సహాయ కార్యదర్శులుగా మండే శాంతకుమారి, ఒలిపిరి దుర్గాభవాని, కోశాధికారిగా యర్రంశెట్టి రాజ్యలక్ష్మి దీంతోపాటు మరో తొమ్మిది మంది సభ్యులుగా ఎన్నికయ్యారని బాలాజీ తెలిపారు.





# కనీస వేతనాల సలహా బోర్డును తక్షణమే ఏర్పాటు చేయాలి

**-డిమాండ్ చేస్తూ ఐదున రేపల్లె ఆర్డిఓ కార్యాలయం వద్ద కార్మికులతో ధర్నా..**



రేపల్లె
కనీస వేతనాల సలహా బోర్డును తక్షణమే ఏర్పాటు చేసి పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ. 35 వేలుగా నిర్ణయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ ఎఐటియుసి కేంద్ర కమిటీ పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా జరుగుతున్న ఆందోళన కార్యక్రమాల్లో భాగంగా ఈ నెల 5న రేపల్లె రెవెన్యూ డివిజనల్ కార్యాలయం వద్ద కార్మికులతో ధర్నా నిర్వహిస్తున్నట్లు ఎఐటియుసి రాష్ట్ర సమితి సభ్యులు పి. నాగాంజనేయులు తెలిపారు. శుక్రవారం స్థానిక ఏఐటియుసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆకాశాన్ని అంటుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో పాటు పెరుగుతున్న ఇంటి అద్దెలు ఇతర అవసరాల దృష్ట్యా ఒక కుటుంబం గౌరవ ప్రధంగా జీవించాలంటే నెలకు కనీస వేతనం రూ. 35 వేలుగా నిర్ణయించాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. రాష్ట్రంలో కనీస వేతనాల బోర్డును తక్షణమే ఏర్పాటు చేసి కార్మిక సంఘాలతో సంప్రదింపులు జరిపి కనీస వేతనాలను నిర్ణయించాలని డిమాండ్ చేస్తూ ఐదో తేదీ ఆర్డిఓ కార్యాలయం వద్ద జరుగుతున్న ధర్నాలు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని నాగాంజనేయులు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ రేపల్లె ఏరియా కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ, ఎఐటియుసి నాయకులు సిహెచ్. శివశంకర్, రైతు సంఘ నాయకులు సజ్జా రాజ బాపయ్య తదితరులు పాల్గొన్నారు



## నాలుగో తేదీ ఆదివారం మాత్రమే రేపల్లె...

## తెనాలి మార్గంలో డెమో రైలు రద్దు

రేపల్లె ... .
4.5. 2025వ తేది ఆదివారం మాత్రమే రేపల్లె నుండి ఉదయం 4.00 గం. లకు, 7.10 గం. లకు రాత్రి 10. 40 గంటలకు రైలు సౌకర్యము ఉండును.
అదే విధంగా ఆ రోజున గుంటూరు నుండి రేపల్లెకు ఉదయం 4.10 గం. లకు, సా. 6.35 గం. లకు, తెనాలి నుండి రాత్రి 10.40 గం. లకు మాత్రమే రైలు సౌకర్యము ఉండును. ప్రయాణికులు ఈ విషయాన్ని గమనించాలని రైల్వే అధికారులు తెలిపారు..

# ప్రారంభమైన కిషోరి బాలికల వికాసం



రేపల్లె ...
బాపట్ల జిల్లా మహిళా అభివృద్ధి.. శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో రేపల్లె ఐసీడీస్ ప్రాజెక్ట్ పరిధిలో గల రేపల్లె మండలం, నగరం మండలం రేపల్లె మున్సిపాలిటీ ల నందు కిషోరి వికాసం సమ్మర్ కాంపెయిన్ ను అన్ని గ్రామాలలో లాంచ్ చెయ్యటం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాడు వ్యక్తుల మధ్య సత్సంభందాలు గురించి వీడియో చూపించి తదుపరి కార్యాచరణ గురించి చర్చించుకోవటం జరిగిందని సిడిపిఓ తెలిపారు.
మే 2 నుండి జూన్ 10 వరకు ప్రతి మంగళ, శుక్రవారాలు 11- 18 సంవత్సరములు గల కిషోరిబాలికలు ఈ కార్యక్రమము నందు పాల్గొనవచ్చును.మొత్తం 16 సెషన్స్ జరుగుతాయని సిడిపిఓ సుచిత్ర తెలిపారు. రేపల్లె మున్సిపాలిటీ లోని శివాజీ స్కూల్ నందు ప్రారంభ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి ఎం సుచిత్ ప్రాజెక్టు సూపర్వైజర్లుపి నాంచారమ్మ
ర్ వెంకటరత్నమ్మ అంగన్వాడీ కార్యకర్తలుకిషోరి బాలికలు. పాల్గొన్నారు.



# యుక్త వయసు బాలికలు అప్రమత్తంగా ఉండాలి -బాల్య వివాహాలు చట్ట రిత్యా నేరం....

తుగ్గలి
తుగ్గలి:గ్రామీణ పట్టణప్రాంతాలలోనే యుక్త వయసు బాలికలు అప్రమత్తంగా ఉండాలని , బాల్య వివాహాలు చట్టరిత్యా నేరం, శిక్షార్హమని పగిడిరాయి వైద్య అధికారిని హారిత, పత్తికొండ సిడిపిఓ లలిత పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని అన్ని గ్రామ సచివాలయాల్లో కిషోర్ వికాసం వేసవి సెలవుల శిక్షణా కార్యక్రమం జరిగాయి. జొన్నగిరి ,గిరిగేట్ల గ్రామ సచివాలయంలో జరిగిన శిక్షణ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ బాల్య వివాహాలు, బాల్య వివాహాల నిరోధన చట్టం- 2006, టీనేజ్ ప్రెగ్నెన్సీ వల్ల జరిగే నష్టాలు ను వివరించారు. పీసీ పీఎన్డీటీ చట్టం-1994 గురించి అవగాహన కల్పించారు. నేటి సమాజంలో మూఢనమ్మకాలు, ఇతర కారణాలతో ఆడపిల్లలకు చిన్న వయసులోనే పెళ్లిళ్లు చేస్తున్నారని తత్ఫలితంగా వారు టీనేజీలోనే గర్భం ధరించి అనేక రకాలైన శారీరక, మానసిన సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరిత్యా నేరమని ఆడ, మగ ఇద్దరూ సమానమేనన్నారు. తల్లిదండ్రులు ఆడబిడ్డలను వారసులుగా స్వీకరించినపుడే స్త్రీల నిష్పత్తి మగవారితో సమానమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్లు అంబికా, త్రివేణి, మహిళా పోలీస్ త్రివేణి, ఏఎన్ఎం నాగమణి, అంగన్వాడీ టీచర్లు చిట్టెమ్మ, అనుశీయమ్మ ,ఆశా కార్యకర్తలు, కిశోర బాలికలు హాజరయ్యారు.

# లేబర్ ఇన్సూరెన్స్ వల్ల కార్మికులకు ఎంతో ప్రయోజనం ...

. బాపట్ల జిల్లా.రేపల్లె ..
రేపల్లె పురపాలక సంఘ పరిధిలోని 15 వార్డు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ వద్ద హమాలీ లకు ఉచితన్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించడం జరిగింది. రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ సంస్థ వారి ఉత్తర్వులు మేరకు ఈనెల ఒకటో తేదీ నుండి 8వ తేదీ వరకు నిర్వహించే మేడే కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం నాడు చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించి వారికి ఉన్న న్యాయపరమైన సమస్యలను పరిష్కరించుకున్నందుకు సివిల్ . క్రిమినల్ ఫ్రీ లిటికేషన్ కేసులు గురించి కార్మిక చట్టాలు అమలు వారికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ బోర్డు గురించి కార్మిక చట్టాలు వాటి వలన కలిగే ప్రయోజనాలు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఇన్సూరెన్స్ 99 రూపాయలు చెల్లించి ప్రమాదవశాత్తు చనిపోతే ఇచ్చే నష్టపరిహారాన్ని కార్మికులు పొందవచ్చునని విపులంగా వివరించడం జరిగింది రేపల్లె మండల న్యాయ సేవ అధికార సంస్థ పారా లీగల్ వాలంటీర్లు రాచ బత్తుని శ్రీనివాసరావు .. సయ్యద్ తాహెర్ అహ్మద్ లు చట్టాలు గురించి కార్మికులకు వివరించడం జరిగింది కోర్టు పరిధిలో కేసులు గురించి అవగాహన కల్పించడం పట్ల హమాలీలు హర్షం వ్యక్తం చేశారు




# నంద్యాల జిల్లా అభివృద్ధికి కూటమి ప్రభుత్వం నిధుల మంజూరు: -ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి:

బ్యూరో: మే 2
లనంద్యాల జిల్లా అభివృద్ధికి కూటమి ప్రభుత్వం నిధులు మంజూరు చేసి శుక్రవారం అమరావతిలో భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేయడం జరుగుతుందని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి చెప్పారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూ రూ.967 కోట్లతో నంద్యాల-యర్రగుంట్ల మధ్య రైల్వే లైన్ ఏర్పాటు,రూ.2.25 కోట్లతో కొనసాగుతున్న 3 పార్కుల అభివృద్ధి పనులు, రూ.39.89 కోట్లతో నంద్యాల - డోన్ మధ్య రోడ్డు ఓవర్ బ్రిడ్జి ఏర్పాటు,
అమృత్ పథకం కింద 5047 కుళాయి కనెక్షన్లు జిల్లాలో ఏర్పాటు చేయడం జరుగుతుందని, నంద్యాల జిల్లా అభివృద్ధికి నిధుల మంజూరుకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐ టీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ కు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ధన్యవాదములు చెప్పారు.



## ఈనెల 18న జరిగే.హనుమత్ శోభాయాత్రను జయప్రదం చేయాలి:-

బాపట్ల జిల్లా రేపల్లె
హనుమాన్ జన్మదినాన్ని పురస్కరించుకొని హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో, సమరసత సేవా ఫౌండేషన్ విశ్వహిందూ పరిషత్ సంయుక్త సహకారంతో మే నెల 18వ తేదీ జరుగు గరువుపాలెం హనుమాన్ విగ్రహం వద్ద నుండి నగరం హనుమత్ దేవాలయం వరకు జరుగు శోభాయాత్రని జయప్రదం చేయాలని.బాపట్ల జిల్లా కార్యవాహ వరికూటి శివగోపి పిలుపునిచ్చారు. కరపత్రాన్ని పెద్దలకు ప్రజలకు అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హనుమంతుడు లోక రక్షకుడు అందుకే ప్రతి గ్రామం శివారులలో హనుమత్ విగ్రహాలని ఏర్పాటు చేసుకుంటున్నామని తెలియజేశారు హిందువుల ఐక్యతను తెలియజేసే విధంగా మే 18 జరుగు శోభాయాత్రలో ప్రతి ఒక్క హిందువు పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. మే 18 సాయంత్రం నాలుగు గంటలకు గరువుపాలెం హనుమాన్ విగ్రహం వద్ద సభ జరుగుతుందని దీనిలో హిందూ ధర్మ రాష్ట్ర పెద్దలు పాల్గొంటారని తెలియజేశారు ఈ కార్యక్రమంలో సమరసత సేవా ఫౌండేషన్ బాపట్ల జిల్లా ధర్మ ప్రచారకులు జంజనం హేమశంకరరావు, బండారు రమేష్, చింతల మురళీకృష్ణ,మరియు పేరం కోటేశ్వరరావు, జంగం శ్యాంప్రసాద్, శొంఠి బాబురావు, యడ్లపల్లి శివనాగమల్లేశ్వరరావు, గుంటి సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు



Printed Published and owned by Polagoni Rajesh, Printed at Smilys Online, Ranga Reddy (Dist), Telangana 501510. at H.No 4-136/12, Journalist colony, Turkayamjal, Ranga Reddy District, Telangana-501510 Editor: Polagoni Rajesh, epaper. www.saisuryaa.com.www.sai suryaadaily.com.